




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

బుధవారం 24 సెప్టెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8





## హెచ్-1బీ 'లాటరీ' విధానంలో మార్పులు!

- ఎంపికకు కొత్త ప్రతిపాదనలు
- అధిక నైపుణ్యం ఉన్న, ఉత్తమ వేతనాలు పొందే నిపుణుల ఎంపిక కోసం తాజా ప్రతిపాదనలు సిద్ధం
- ప్రస్తుతం ఉన్న లాటరీ విధానంలో కీలక మార్పులు తెచ్చే యోచనలో ఉన్నట్లు సమాచారం
- హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో ఈ మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలను ఫెడరల్ రిజిస్ట్రార్ తాజాగా విడుదల

3



## ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపాను

- ట్రంప్ నోట అదే మాట
- మరే ఇతర అధ్యక్షుడు వాటిని ఆపే ప్రయత్నం చేయలేదు

# మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వాలి

- కుంభమేళాకు వేల కోట్లు ఇస్తున్న కేంద్రం..
- ఆదివాసీ జాతరకు ఎందుకు ఇవ్వడంలేదు?
- గద్దెల పునఃనిర్మాణం.. ఓ భావోద్వేగం
- పోరాటానికి, స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ
- తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజాప్రభుత్వం
- ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- మహాజాతరకు మళ్లీ వస్తా: సీఎం రేవంత్





వరంగల్/ములుగు/తాడ్వాయి

మేడారం మహాజాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కుంభమేళాకు కేటాయిస్తున్నట్లుగానే రూ.వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ములుగు జిల్లా మేడారం మహాజాతరలో సమ్మక్క, సారలమ్మ గద్దెలు, ప్రాంగణం పునఃనిర్మాణ పనులను సీఎం ప్రారంభించారు. పునఃనిర్మాణ మాస్టర్‌ప్లాన్‌పై ఆదివాసీలు, గిరిజనులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. "కుంభమేళాకు వేల వేల కోట్లు ఇస్తున్నారు. కానీ, మా ఆదివాసీ కుంభమేళాకు ఒక్క రూపాయి ఇవ్వడానికిగానీ, జాతీయ పండుగగా గుర్తించడానికిగానీ కేంద్రానికి ఎందుకో మనసు రావడం లేదు. కుంభమేళా, ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య మాత్రమే కాదు.. తెలంగాణ ప్రాంతంలో ములుగు అడవుల్లో ఉన్న సమ్మక్క, సారలమ్మ కూడా ఓ గొప్ప దేవాలయం. పోరాట పటిమకు, పౌరుషానికి మారుపేరు. రాచరికంపై తిరుగుబాటు చేసి.. జెండా ఎగురవేసిన సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ పండుగ గుర్తింపు రావాలి. వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం - మిగతా2లో

## దండకారణ్యానికి భారీగా బలగాలు


- కశ్మీర్ నుంచి తరలింపు..
- మావోయిస్టుల అగ్ర నాయకత్వం అంతమే లక్ష్యం

3



# 9 ఏళ్లలో సాగునీటికి రూ.లక్ష కోట్లు

- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత విద్య, వ్యవసాయం, సాగునీటి రంగాలకు ప్రాధాన్యత
- రూ.1.42 లక్షల కోట్ల మూలధన వ్యయంలో రూ.లక్ష కోట్లకు పైగా సాగునీటి రంగానికే...
- తొమ్మిదేళ్లలో విద్యారంగంలో మూలధన వ్యయం కేవలం రూ.2,250 కోట్లు
- వైద్యానికి రూ.6,496 కోట్లు.. గ్రామీణాభివృద్ధికి రూ.11 వేల కోట్లు
- రెవెన్యూ వ్యయంలో విద్య, వ్యవసాయానికే ప్రాధాన్యత... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి ఏటా రూ. 9,300 కోట్లు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి తొమ్మిది సంవత్సరాలలో సాగునీటి రంగానికి ప్రభుత్వం రూ.1,14,145 కోట్లు ఖర్చు చేసినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. అందులో మూలధన వ్యయం కింద రూ.1,03,894 కోట్లు, రెవెన్యూ వ్యయం కింద రూ.10,251 కోట్లు వెచ్చించినట్టు తెలిపింది. స్టేట్ ఫైనాన్సెస్ (2022%-%23) పేరుతో రూపొందించిన నివేదికను ఇటీవల జరిగిన అన్ని రాష్ట్రాల ఆర్థిక కార్యదర్శుల సమావేశంలో కాగ్ విడుదల చేసింది. పదేళ్ల విశ్లేషణ పేరుతో 2013-14 నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు దేశంలోని అన్ని - మిగతా2లో

## రైతులను ప్రోత్సహించే పరిశ్రమల ఏర్పాటు



- రూ.3,745 కోట్ల పెట్టుబడి... 1,518 మందికి ఉపాధి
- మూడు కంపెనీలకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం
- సమావేశంలో మాట్లాడుతున్న భట్టి. చిత్రంలో పొంగులేటి, శ్రీధర్‌బాబు

హైదరాబాద్

రాష్ట్రంలో రూ.3,745 కోట్ల పెట్టుబడులు పెట్టి 1,518 మంది యువతకు ఉపాధి కల్పించడానికి ముందుకొచ్చిన మూడు కంపెనీలకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. మంగళవారం సచివాలయంలో పారిశ్రామిక ప్రోత్సాహకాల మంత్రివర్గ ఉపసంఘం సమావేశం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగింది. ఇందులో కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ... "పండ్లతోటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించే పరిశ్రమల ఏర్పాటుకు పలు కంపెనీలు పెద్దఎత్తున ఆసక్తి కనబరుస్తున్నాయి. జేఎస్‌డబ్ల్యూ యూఏవీ - మిగతా2లో



## త్వరలో వందే భారత్ స్లీపర్!

- రైల్వే మంత్రి క్లారిటీ
- ప్రస్తుతం ఒక రైలు ఢిల్లీలో సిద్ధంగా ఉంది
- మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుంది

3

# వారాంతంలోగా నోటిఫికేషన్!

- హైకోర్టు గడువు ముంచుకొస్తుండటంతో సర్కారు నిర్ణయం
- అంతకుముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు జీవో
- ముందు ఎస్ఈసీ షెడ్యూల్.. తర్వాత ఎన్నికల నోటిఫికేషన్
- రిజర్వేషన్ల ఖరారుకు అర్ధరాత్రి వరకు అధికారుల కసరత్తు
- సీల్డ్ కవర్లలో జిల్లా కలెక్టర్లకు నివేదికలు
- తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాలని సర్కారు ఆదేశాలు

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ వారాంతంలోగా వెలువడే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ నెలా ఖరులోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. ఆలోగానే నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల ఆ ఆదేశాలను పాటించినట్టు అవుతుందని ప్రభుత్వం భావి స్తున్నట్టు సమాచారం. దీనికిముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, ఆ వెంటనే ఎన్నికల నిర్వహణ తేదీ ఖరారు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సమాచారం తెలియజేస్తుందనే చర్చ అధికార వర్గాల్లో జరుగుతోంది. ముందుగా ఎస్ఈసీ షెడ్యూల్ జారీ చేస్తుందని, మరుసటి రోజు నోటిఫికేషన్ విడుదల చేయొ చ్చునని చెబుతున్నారు. బీసీలకు - మిగతా2లో



# శ్రీ సూర్య దేవాలయం లో ఘనంగా ప్రపంచ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్23, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 సెప్టెంబరు 23 మంగళవారం రోజున భారత ప్రభుత్వం ప్రంపంచ ఆయుర్వేద దినోత్సవం సంధర్భంగా ఆలయంలో ఆయుర్వేద దినోత్సవం జరుపినారు శ్రీ ధన్వంతరి దేవునికి ప్రత్యేక ఆరోగ్య పూజ కార్యక్రమము నిర్వహించి తదనంతరము, ఆయర్వేదం ప్రత్యేతక గురించి డాక్టర్ లక్ష్మన్ స్వామి, హైద్రబాద్, వారు చాల చక్కగా వివరించారు. తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు స్వామి వారి ఆయుర్వేద ఆరోగ్య ప్రసాదము వితరణ చేశారు ఆయుర్వేద దినోత్సవము పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వడ్ల గట్ట రాజన్నకు, డాక్టర్ లక్షణ్ స్వామి, హైదరాబాద్ వారు ఘనంగా సత్కరించారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ చైర్మన్ వడ్ల గట్ట రాజన్న, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, వొద్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, నాయిని విద్యాసాగర్ రావు, వడ్ల గట్ట గోపి, వడ్ల గట్ట శంకర్, డాక్టర్ సింహాచలం లక్ష్మణ్ స్వామి, ఎనగందుల రవితేజ, జిందం కమలాకర్, ఎన గందుల హనుమండ్లు, దుర్గం సుధాకర్, మురుకుట్ల నిరంజన్, పడాల చంద్ర శేఖర్ గౌడ్, మామిడి పెల్లి కాంతయ్య, ఆచార్య అదిత్య హరిష్ దైవాజ్ఞ తదితరులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ జిల్లాలో విషాదం.... కోటగిరి లో ఒక ఇంటిపై గోడగూలి తండ్రి ,కూతురు మృతి...



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి** గైని శంకర్ కోటగిరి భార్యకు తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు నిజామాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది.. పండుగ కోసం అందరూ ఎంతో సంబరంగా ఉన్నారు. పక్కనే ఉన్న రైస్ మిల్ 6 ఇంచల గోడ పక్కనే ఉన్న నివాసం ఉంటున్న రేకుల షెడ్డు పై కూలింది, ఈ ఘటనలో ఆ రేకుల షెడ్డులో నివాసముంటున్న ఇందూరు మహేష్ కుమార్, ఆయన రెండేళ్ల చిన్నారి గోడ కింద పడి మృతి చెందారు. చిన్నారి తల్లి కి తీవ్ర గాయ

## చెరవాణి అప్పగించిన ఎస్సై సునీల్.




**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైని శంకర్ కోటగిరి.** పోతంగల్ మండలం లోని కోడిచెర్ల గ్రామానికి చెందిన ఎం భీమయ్య రెండు నెలల క్రితం తన చరవాణి పోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో సి ఈ ఐ ఆర్ పోర్టలు ద్వారా ట్రాక్ చేసి చరవాణి బాధితునికి ఎస్సై సునీల్ సోమవారం అందజేశారు

## ఈనెల 26 27వ తేదీల్లో నియోజవర్గం పరిధిలో పాఠశాల విద్యార్థులకు. యూత్ కి క్రీడా టోర్నమెంట్ ఫౌండేషన్ స్థాపికులు బూడిద రామ్ రెడ్డి

అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి యాచారం
సెప్టెంబర్ 23 9 2025



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఉన్న స్థానిక ల తో ఫౌండేషన్ స్థాపకులు బూడిద రామ్ రెడ్డి గారు సమావేశం అయ్యారు . ఈ సందర్భంగా ఈ నెల 26. 27 వ తేదీ నియోజకవర్గ పరిధిలో పాఠశాలల విద్యార్థులకు. యూత్ కి పెట్టే క్రీడా టోర్నమెంట్ గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వ్య య మ విద్య ఉపాధ్యాయుల తరపున గారు చేసే సేవ కార్యక్రమాలకు వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ స బేర్ గారు. స్థానిక వ్యా య మ విద్య ఉపాధ్యాయులు వెంకటేష్. శేఖర్. శ్రీనివాస్. యాదమ్మ. కవిత. భాస్కర్. మరియు ప్రైవేట్ పాఠశాలలో చేసే దాదాపు 30 మంది స్థానిక మిత్రులు పాల్గొన్నారు

## డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**జగిత్యాల,సెప్టెంబర్ 23, అక్షరరేఖ న్యూస్** డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసం. దీనిని ఎవరూ నమ్మవద్దు అని డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు.డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ, మీపై కేసు ఉందని భయపెట్టడం, వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నాం అని చూపించడం, డబ్బులు బదిలీ చేస్తే తప్పించుకుంటారని మోసం చేయడం వంటి నేరాలు పెరుగుతున్న నేపద్యంలో ఇలాంటి నేరాలను నివారించడానికి మోసానికి గురైన వెంటనే 1930 నంబర్ కి కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. ఆలస్యం చేస్తే నష్టపోవాల్సిందే అని తెలిపారు. ఎడిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజల కు జిల్లా పోలీసుల సూచనలు: 1. ఎలాంటి ప్రభుత్వ శాఖలు లేదా పోలీసులు డబ్బులు అడగరు. 2. మీపై కేసులు ఉన్నాయన్న కారణంగా ఎవరైనా వీడియో కాల్ ద్వారా బెదిరిస్తే నమ్మకండి. 3. వెంటనే 1930 నెంబర్ (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) లేదా 100 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. 4. మోసపూరిత కాల్స్, మెసేజెస్, వాట్సాప్ వీడియో కాల్స్ కు స్పందించవద్దు. 5. ఈ రకమైన నేరాల నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైబర్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించుకోవాలి.

## ముదిగొండ మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్

పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు..అనంతరం వెంకటాపురం గ్రామంలోని ఆర్.కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తున్నారన్నారు.ప్రతిపక్షంలో ఉండి కూడా మధిర ను అభివృద్ధి చేసిన ఘనత భట్టి విక్రమార్క దక్కుతుందని ఆయన తెలిపారు.అందరూ కలిసి కట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

## విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## .అంబరాన్నించిన సంబరాలు బతుకమ్మ బంగారు







బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్


**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** శ్రీ సత్య సాయి సేవా సమితి ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం ఎదురు జరిగిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

## ప్రముఖ డైరెక్టర్ తేజ గారి చేతుల మీదుగా 'ప్రేమలో రెండోసారి' టీజర్ విడుదల



సాకే రామయ్య సమర్పణలో సిద్ద క్రియేషన్ బ్యానర్ లో సత్య మార్క దర్శకత్వంలో, ప్రొడ్యూసర్ సాకే నీరజ లక్ష్మి నిర్మిస్తున్న చిత్రం 'ప్రేమలో రెండోసారి'. ఈ చిత్రానికి సంబంధించి టీజర్ ప్రముఖ అగ్ర దర్శకులు తేజ గారి చేతుల మీదుగా జరిగినది. ఈ సందర్భంగా తేజ గారు మాట్లాడుతూ 'ప్రేమలో రెండోసారి' సినిమా టీజర్ చాలా బాగుంది అన్నారు. ఈ భూమి ఉన్నంతవరకు ప్రేమకు మరణం లేదని, లవ్ కంటెంట్ తో తీసిన సినిమాలు ఎప్పటికీ ఆదరణ పొందుతూనే ఉంటుందని చెప్పారు, ఈ సినిమా సక్సెస్ పొందాలని కాంక్షిస్తూ టీం మొత్తానికి బెస్ట్ విషెస్ తెలియజేశారు, సినిమా హీరో రమణ సాకే మాట్లాడుతూ. లవ్ కంటెంట్ తో ఎన్నో విజయాలు సాధించిన తేజ గారి ద్వారా ఈ సినిమా టీజర్ రిలీజ్ కావడం ఒక యాదృచ్ఛిక మని ఆయన తీసిన సినిమా లాగానే ఈ సినిమా కూడా సక్సెస్ ని పొందుతుందని చెప్పారు . ఒక లవ్ మాత్రమే కాకుండా ఎమోషన్స్, సెంటిమెంట్స్ , ట్రెండ్ కి తగినట్లు చిత్రీకరించబడ్డాయని డైరెక్టర్ని అభినందించారు. డైరెక్టర్ సత్య మార్క మాట్లాడుతూ ఈ సినిమా లేటెస్ట్ ట్రెండ్ తగ్గట్టుగా నేటి యువతీ యువకులకు బాగా కనెక్ట్ అవుతుంది. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కంప్లీట్ చేశామని, అక్టోబర్లో రిలీజ్ కి వెళు న్నామని, చిన్న సినిమాల లో పెద్ద విజయాన్ని సాధించే చిత్రం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతో గొప్ప మనసుతో తేజ గారు అడిగిన వెంటనే టీజర్ లాంచ్ కి ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. హీరోయిన్ వనిత గౌడ మాట్లాడుతూ ఈ సినిమాలో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మనసుకు హత్తుకునేలా ఉందని, కెమెరా ఫోటోగ్రఫీ చాలా బాగా వచ్చిందని, స్టోరీ మరియు మ్యూజిక్ ద్వారా ప్రతి ఒక్కరూ వారిని వారు మైమరిచి సినిమాకు కనెక్ట్ అవుతారని చెప్పారు. ఇందులో నటీ నటులు హీరో రమణ సాకే, హీరోయిన్ వనిత గౌడ, మరియు జబర్దస్త్ శ్రీను, బాబీ, దుర్గారావు, జబర్దస్త్ ఫణి, రాణి, సతీష్ సారపల్లి, చిరంజీవి, విక్టర్ , ప్రదీప్, బి ఎస్ మన్యం ,సురేష్ అవ్వరు. తదితరులు నటించారు అని పేర్కొన్నారు.

## ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో డాక్టర్ ఎంఏ హకీమ్ ఘనంగా శాలువాతో సన్మానం.




**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైని శంకర్ కోటగిరి.** విజ్ఞాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పల్లి డాక్టర్ హకీమ్ ను ఘనంగా విజ్ఞాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ ఈ కార్యక్రమంలో విజ్ఞాన ప్లస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు. ప్రధాన కార్యదర్శి జీవన్. పాకల గజేందర్. సమీర్. గైని శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మెడిసిన్ సీటు సాధించిన మనీషాకు ఆర్థిక చేయూతనిచ్చిన నన్నక



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** ఖమ్మం చింతకాని తొలి రౌండ్ లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి మనీషా కు ఖమ్మం పాకబండ బజార్లో నీ తన నివాసంలో నన్నక శ్రీనివాసరావు యూనివర్సిటీ అలాటుమెంట్ ఆర్డర్ కాపీ డౌన్లోడ్ నిమిత్తం 12వేల రూపాయలు ఆర్థిక చేయూతనిచ్చారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం లో జన్మించి ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో చదివి వైద్య విద్యలో సీటు సాధించిన మనీషా ను నన్నక అభినందించారు. మునుముందు మంచి వైద్యురాలి గా పేరు తెచ్చుకోవాలని నన్నక శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నన్నక శ్రీనివాసరావు తల్లిదండ్రులు నన్నక లక్ష్మయ్య, రంగమ్మ, భార్య పుష్పలత లు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగినప్పుడు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి..

మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్..
ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తల్లాడ సెప్టెంబర్ 23** ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. మంగళవారం తల్లాడలో ఆటో డ్రైవర్లకు ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఆటోలలో కూలీలను అధికంగా ఎక్కించుకొని నడపవద్దని, నిబంధనల మేరకే ప్రయాణికులను ఎక్కించాలని వెల్లడించారు. ఇటీవల ప్రమాదాలు జరిగినప్పుడు సమాచారం ఇవ్వకుండా కొందరు భయపడుతున్నారని, అలా కాకుండా స్టేషన్ కు సమాచారం ఇవ్వచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జరిగినది వివరిస్తే ఎటువంటి తప్పు లేదని, భయపడవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా అన్ని పత్రాలు కలిగి ఉండాలని వెల్లడించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన**
**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) సెప్టెంబర్23** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జిల్లాలో ఘనంగా చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. తెలంగాణలోనే బతుకమ్మ పండుగ కు ఒక ప్రత్యేకత ఉందన్నారు. వివిధ రకాల పూలతో అంగరంగ వైభవం గా కన్నుల పండగగా, మహిళల పండుగగా ప్రఖ్యాతిగాంచిందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత సంతరించుకున్నదని తెలిపారు. జిల్లాలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులకు విధులు కేటాయించారు. జిల్లాలోని బతుకమ్మ ఆడే ప్రదేశాలను ముందుగా గుర్తించి మహిళలకు రక్షణ కల్పించడంతోపాటు బతుకమ్మ కుంట, రంగప్ప చెరువు ప్రాంతాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. ఈ బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కి నోడల్ అధికారిగా ప్రత్యేక బాధ్యతలు కేటాయించారు. పట్టణంలోని ప్రధాన రహదారి సెంటర్ ల లో పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ మోడల్స్ ప్రదర్శింప చేయాలన్నారు. జనగామ నియోజకవర్గంలో డిఆర్డిఓ పిడి మెప్మా మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి బతుకమ్మ పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జనగామ ఆర్డీవో కు సూచించారు. అదేవిధంగా స్టేషన్ ఘన్పూర్ , పాలకుర్తి నియోజకవర్గంలలో కూడా సంబంధిత అధికారులతో సహాయ సహకారాలు తీసుకొని బతుకమ్మ వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో, జిల్లా పంచాయతీ అధికారి కు సూచించారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఎంపీడీవోలతో స్థానికంగా బతుకమ్మ వేడుకలు సమన్వయంతో నిర్వహించాలని జడ్పీ సీఈఓ ను కోరారు. మున్సిపాలిటీలో బతుకమ్మ పండుగ వేడుకలు వార్డుల వారీగా సమన్వయంతో నిర్వహించేందుకు జనగామ, స్టేషన్గన్పూర్ మున్సిపల్ కమిషనర్ లు, పిడి మెప్మా అధికారులతో కలిసి జనగామ, స్టేషన్గన్పూర్ ఆర్డీవోల ఆధ్వర్యంలో సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.

మున్సిపాలిటీలో చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిశుభ్రత చేపట్టాలని, వార్డులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. బతుకమ్మ పండుగ వేడుకలను గ్రామీణ ప్రాంతాలలో ఘనంగా నిర్వహించాలన్నారు. మహిళలకు గ్రామీణ క్రీడలు ఏర్పాటు చేసి గర్భిణీ మహిళలకు, బాలింత తల్లులకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలల్లో వేడుకలను నిర్వహిస్తూ ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించి సమావేశం ఏర్పాటు చేసి బాలికలను చైతన్యవంతులను చేయాలని బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ అవగాహన పరచాలన్నారు. మున్సిపాలిటీలలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనే విధంగా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల కేంద్రాలలో పారిశ్రామిక వాడల్లో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించాలని పరిశ్రమ శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ బతుకమ్మ పండుగ రోజులలో తప్పనిసరిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా మూడు నియోజకవర్గాల్లో మూడు అంబులెన్సను ఆయా నియోజకవర్గాలలో సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు మహిళలు, చిన్నారులు చెరువుల వద్ద లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా భద్రత ఏర్పాటు చేపట్టాలని, సిబ్బందిని ఏర్పాటు తో పాటు బారి కేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో మత్స్య శాఖ అధికారులు కూడా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మ పండుగ వేడుకలను సజావుగా జరిగే విధంగా జిల్లాలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు నిర్వహణ బాధ్యతలలో పాలు పంచుకోవాలని మండల స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రాంతాలలో ఆయా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ లలో బతుకమ్మ వేడుక సంబరాలు కనిపించే విధంగా అందంగా అలంకరించాని, మహిళలకు శు భాకాంక్షలు తెలియజేస్తూ అనౌన్స్మెంట్ చేపట్టాలని పండుగ వాతావరణం కల్పించాలన్నారు. బ్యాంక్ అధికారులు కూడా పురస్కరించుకొని అందంగా అలంకరింప చేయాలని పూల తోరణాలు కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యువజన క్రీడలు, పర్యాటక శాఖ అధికారులు క్రీడాకారులతో



2కె, 5కే, 10 కే రన్ వంటి క్రీడలు ఏర్పాటు చేయాలని, బైకర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించేలా మహిళ బైకర్స్ రైడర్స్ అసోసియేషన్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో బతుకమ్మ వేడుకలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని మహిళా రచయితలతో బతుకమ్మ వేడుకలపై కథనాలు రూపొందించి పత్రికల కు పంపించి ప్రచురింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సంబంధాల అధికారి కి సూచించారు. ఆహార భద్రత, చేనేత జౌళి శాఖల అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంతపు వంటకాలపై ప్రత్యేకంగా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయాలని, మహిళా సంఘాల గ్రూపుల సభ్యుల చే విక్రయాలు జరపాలన్నారు. పట్టణంలోని రిటైల్స్, ట్రేడర్స్ అసోసియేషన్, జ్యువెలరీ , షాపింగ్ మాల్స్, సినిమా హాల్స్ వద్ద బతుకమ్మ మోడల్స్ డెకరేట్ చేయాలని, బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. రవాణా శాఖ అధికారులు కూడా ట్రక్కు అసోసియేషన్స్ ,ఆటోరిక్షాస్ ,ప్రైవేటు బస్సు అసోసియేషన్స్ ల ఆర్గనైజర్ లతో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు వాహనాలను అందంగా అలంకరింప చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మ వేడుకలలో నీటి పరిశుభ్రత కోసం నీటిపారుదల శాఖ అధికారులు నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని , అందుకు వాటర్ అసోసియేషన్స్ సహకారం తీసుకోవాలన్నారు. రైతు బజార్లలో మార్కెట్స్ లలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు వ్యవసాయం మార్కెట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖలు చేపట్టే కార్యక్రమాలను ఫోటోలు వీడియోలు తీయించి పత్రికల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని, సంబంధిత శాఖల ను ఆదేశిస్తూ జిల్లా పౌరసంబంధ శాఖ కార్యాలయంలో అందించాలన్నారు.

## గాజుల అలంకారంలో నూకపెల్లి సరస్వతి దేవి



**జగిత్యాల, సెప్టెంబర్23, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ గుట్టపై ఆహ్లాద వాతావరణం లో కోలువై ఉన్న చదువుల తల్లి ప్రతి ఒక్కరినీ కాపాడుతున్న అమ్మ సరస్వతి మాత ఆలయంలో మంగళవారం రోజున శరన్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి తదుపరి భక్తులచే హెూమం నిర్వహించారు హెూమం అనంతరం అమ్మవారి మూల విరాట్ కి గాజులతో అలంకారం చేసి భక్తులకు దర్శనము ఇచ్చారు పూజ కార్యక్రమంల అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలలో ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఊరికి వెళ్తున్నారా.... జరభద్రం... పండుగల వేళ అప్రమత్తంగా ఉండాలి.... ప్రజల భద్రత... పోలీసుల బాధ్యత... రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి..





**రఘునాథపల్లి/ అక్షర రేఖ) సెప్టెంబర్23** రఘునాథపల్లి.. చిల్పూర్.. లింగాల ఘన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు పండుగకు ఊరికి వెళ్తే జాగ్రత్తలు తీసుకోవాలని.. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలో పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు అత్యంత వేడుకగా జరుపుకునే బతుకమ్మ,దసరా పండుగ నేపథ్యంలో కుటుంబంతో సహా స్వంత గ్రామాలకు వెళ్లే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,ఈ క్రమంలో బతకమ్మ,దసరా పండుగ నేపథ్యంలో ఊర్లకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఇంటి వద్ద ఒకరు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్ లో దాచి వెళ్లాలని అన్నార. మహిళలు ప్రజల భద్రత పోలీసుల బాధ్యత అని అన్నారు.. పోలీసుల ప్రత్యేక నిఘ..... పండుగవెల పోలీసులు నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని. ప్రతిరోజు పెట్రోలింగు ఏర్పాటు చేశామని అన్నారు. జాతీయ రహదారుల గల గ్రామాలలో నిరంతరం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు...

## గిడ్డంగుల సంస్థ ఉద్యోగులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** ఖమ్మం పెద్దతండా లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ నుంచి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంస్థ ఉద్యోగుల తో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన వారికి తగు సూచనలు,సలహాలు అందించారు.ముందుగా గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.గిడ్డంగుల సంస్థ ఉద్యోగులకు బోనస్ ఇస్తామని ఆయన అన్నారు..ఇంకో 5000 పూర్తి అయితే రాష్ట్ర వ్యాప్తంగా వంద శాతం అక్యుపెన్సీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ సాధించినట్లే అన్నారు.ఇందులో అందరూ బాగా పని చేశారని ఇంకా బాగా పని చేయాలని ఆయన తెలిపారు.అందరూ ఆర్.యం. లు స్టోరేజ్ చార్జెస్ పెండింగ్ త్వరగా వసూలు చేయాలన్నారు.తద్వారా కార్పొరేషన్ ను అభివృద్ధి లో నడిపించాలని చెప్పారు.హైదరాబాద్ రీజిన్ లో స్టోరేజ్ చార్జీలు ఎక్కువ పెండింగ్ ఉన్నాయన్నారు.గోడౌన్ లో నిల్వ ఉన్న స్టాకును టైమ్ టు టైమ్ పురుగుల రాకుండా కాపాడాలని పురుగులు లేకుండా పంపాలని ఆయన చెప్పారు..అందరం కలిసి పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడదామని ఆయన పిలుపునిచ్చారు.

## రెండవ రోజు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి



**రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23 అక్షర రేఖ న్యూస్** దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకున్నారు. శ్రీ దుర్గ నవరాత్రుల లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో భవాని సేన, దుర్గా ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదిశంకరాచార్యులు ఆరాధించిన ఈ గాయత్రీ దేవిని దర్శినంత మాత్రానే మనసు పులకితమౌతుంది. దైవ శక్తులకే మూలాధారం అయిన శ్రీ గాయత్రీ మాతను భక్తులు దర్శించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు.

## సదరం(యు.డి.ఐ.డి) క్యాంపులకు హాజరు కావాలి



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) సెప్టెంబర్23** సదరం యు డి ఐ డి క్యాంపులలో పాల్గొనే దివ్యాంగులు ఈనెల 24 వ తేదీ నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జనగామ లో క్యాంపులు నిర్వహిస్తున్నందున ఈ సదవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత తెలిపారు. 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు లెప్రసీ, యాసిడ్ బాధితులు, వినికిడి లోపం ,కంటి చూపు కోల్పోయిన వారు, తల సేమియా, నరాల బలహీనత తదితర రుగ్మతలతో బాధపడుతున్న దివ్యాంగులకు కొత్తవి 110 స్లాట్లు కాగా 87 రెన్యువల్ ఉన్నాయని మొత్తంగా 197 ఉన్నట్లు తెలియజేశారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఫోన్ నెంబర్ కి మెసేజ్ రావడం జరుగుతుందని మెసేజ్ వచ్చిన తేదీలలో ప్రభుత్వ ఆసుపత్రి లోని యూ డి ఐ డి సదరం క్యాంపు హాజరుకావాలని తెలిపారు. ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

## మోడల్ మార్కెట్ పనులు వేగవంతంగా చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన**
**జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్...**



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) సెప్టెంబర్23** పట్టణంలోని అంబేద్కర్ నగర్లో సుమారు 6 కోట్ల తో నిర్మిస్తున్న సమీకృత మోడల్ మార్కెట్ భవన నిర్మాణ పనులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులతో ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. ప్రజలకు అతి సమీపంలో ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువవికాస్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలి



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) సెప్టెంబర్23** -డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులకే పరిమితం చేస్తుందే తప్ప అమలుకు నోచుకోవడం లేదని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్ అన్నారు. భారతప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జనగామ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించాడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ. 50వేల నుండి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షలా 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్దిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో డీవైఎఫ్ఎఐ ఆధ్వర్యంలో ఆందోళనకార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిదంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఇయర్ ను అమలు చేసి నోటిఫికేషన్స్ వేసి ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బొడ నరేందర్ , బానోత్ ధర్మబిక్షం , బొట్ల శ్రవణ్ , శ్రీకాంత్, సతీశ్, రవీందర్, సాయి ప్రసాద్ , తిరుమల్ అనిల్, నర్సింహ, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చడమే శీనన్నకిచ్చే ఘనమైన నివాళి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ**
**సభ్యులు ఎం.డి అబ్బాస్**



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) సెప్టెంబర్23** జనగామ: సిపిఎం సీనియర్ నాయకులు కార్మికు ఉద్యమ నేత ధర్మకంచ ఎర్ర సూర్యుడు అమరజీవి కామ్రేడు శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సభ జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్లో జరిగింది. శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారీ విధాన ఫలితంగా దేశంలో 80 సంవత్సరాలుగా స్వతంత్ర అనంతరం దేశంలో ఆర్థిక అసమానతలు పేదరికం దారిద్రం పెరిగి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు ఒకవైపు కార్పొరేషన్ ఆదాయం ఘనంగా లక్షల కోట్లలో పెరుగుతుంటే పేదల ఆదాయం కిందికి పడిపోయి జీవన విధానం చాలా దారుణంగా ఉంది విద్యా వైద్యానికి దూరంగా ఉంటున్నారు అభివృద్ధి నోచుకోవడం లేదు. అభివృద్ధి ఫలాలు పేదలకు అందడం లేదు దేశ సంపదను దోచుకుంటున్న తన సంపదను లాభాలు సాధించుకొని ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నాం కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లాంటి పార్టీలు తాత్కాలికంగా సంక్షేమ పథకాలు ఇస్తూ ప్రజలను ఆశల్లో భ్రమల్లో ఉంచుతూ ఆర్థిక అసమానతలేని కమ్యూనిస్టు సమాజ స్థాపన చేయడమే శ్రీనివాస్ కి ఇచ్చినా నిజమైన నివాళి అని పార్టీ సభ్యులందరూ శ్రేణులు అందరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి,మాట్లాడుతూ జనగామ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలపై నిరంతరం పోరాటాల నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ జనగామ జిల్లాలో ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు తెగిన రోడ్లను మరమ్మత్తు చేయాలని యూరియా రైతులకు అందించాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని వృత్తిదారులకు రక్షణ కల్పించాలని అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడుతుంది సిపిఎం సిపిఎం చేసే ప్రజాఉద్యమాలకు ప్రజల సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని యువత సన్మార్గంలో నడిచి దేశ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్ సాంబరాజు, యాదగిరి బొట్ల, శేఖర్ రెడ్డి హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి డాక్టర్ గోపాల్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్, బోడ నరేందర్ పోతునూరు ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, మునిగల రమేష్, భూక్య చందు నాయక్ శ్రీనివాస్, గిట్ల గణేష్ ఎండి అజారుద్దీన్, గంగాపురం మహేందర్ ,మాచర్ల సారయ్య దాసగాని సుమ, ఏదునూరి మదర్, బాలిన వెంకట మల్లయ్య,లలిత తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
నిర్దేశిత లక్ష్యం మేరకు ఎఫ్.ఎల్.ఎన్.
తనిఖీలు వంద శాతం పూర్తి చేయాలి
డిసెంబర్ చివరి నాటికి ఎఫ్.ఎల్.ఎన్.
లో గణనీయమైన మార్పు సాధించాలి
కంప్యూటర్ల మరమ్మత్తు పనులు
వేగంగా పూర్తి చేయాలి
దసరా తర్వాత 30 రోజుల పాటు
ప్రత్యేక కార్యక్రమం అమలు
విద్యా శాఖపై సంబంధిత అధికారులతో
సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి ఎఫ్.ఎల్.ఎన్., ఆధార్, అపార్ అప్డేషన్, ఎఫ్.ఆర్.ఎస్., భవిత సెంటర్, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అందుతున్న విద్యా కలెక్టర్ తెలిపారు. ఎఫ్.ఆర్.ఎస్. అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. మన జిల్లాలో 90 శాతం ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్. అమలులో జాబితాలో క్రింది నుంచి ఉన్న పది కాంప్లెక్స్ సి.ఆర్.పి. లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించేందుకు చేపట్టిన ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు పరిశీలించాలని అన్నారు. దసరా తర్వాత ప్రతి వారం డి.ఈ.ఓ. ఆధ్వర్యంలో 4, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్, ఎం.ఈ.ఓ ల ఆధ్వర్యంలో 6, కాంప్లెక్స్ హెచ్.ఎం. పరిధిలో 5 పాఠశాల లను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్. అమలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమగ్రమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ డిసెంబర్ చివరి నాటికి ఖమ్మం జిల్లా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్. మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి అధికారి ముందస్తు షెడ్యూల్ నిర్దేశించుకొని ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలలో జాబితాలో క్రింద నుంచి ఉన్న ఐదు మండలాలు వచ్చే సమావేశం నాటికి ఇంప్రూవ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నెల రోజుల లోపు 100 శాతం తప్పనిసరిగా ఆధార్ కార్డు, అపార్, కుల ధృవీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, దీనికి అనుగుణంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నేర్చే అంశాలు జీవితాంతం చాలా ఉపయోగపడతాయని చాలా స్టడీస్ చెప్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో 28 అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ విద్య వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, దసరా సెలవులో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసిన తర్వాత పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యాసంస్థలను ప్రారంభోత్సవం చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నియమించే ఆయాల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ ప్రకారం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఎం పోషన్ మధ్యాహ్న భోజనం పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాణ్యమైన



భోజనం అందించాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 హౌస్ గా విభజించి వారి మధ్య క్రీడల్లో మంచి ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నాటికి వంద శాతం డైట్ భవనం నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. 20 భవిత సెంటర్ లలో చేపట్టిన మరమ్మత్తు పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని, ఈ పనులను మండల విద్యాశాఖ అధికారులు దగ్గర ఉండి పనులు చేయించాలని అన్నారు. దసరా సెలవుల తర్వాత పేరిట 30 రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలని, 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ స్కిల్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, మండల నోడల్ అధికారులు, సి.ఆర్.పి.లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## హైదరగూడలో ఖాళీ విద్యుత్ బిల్లులు



**(అక్షర రేఖ) సెప్టెంబర్ 23 :** రోడ్డుపక్కన చెత్తగా పడేయబడిన ఘటన స్థానికుల దృష్టిని ఆకర్షించింది. ప్రభుత్వ సంస్థలే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలకు ఎలాంటి సందేశం వెళ్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. ఖాళీ బిల్లులు అయినప్పటికీ వాటిని చెత్తలో పడేయడం పర్యావరణానికి హానికరం కావడమే కాకుండా ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే అంశమని పౌరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులను రీసైకిల్ చేయడం లేదా సక్రమ పద్ధతిలో తొలగించడం ప్రభుత్వ సంస్థలు చేపట్టాల్సిన బాధ్యత అని ప్రజలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరుతున్నారు.

## కిష్టంపేటలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**.రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట లో మంగళవారం రోజున పల్లె దవాఖానా డాక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు, జలుబు, జ్వరం, షుగర్, రక్త పరీక్షలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సత్య వేద, ఏఎన్ఎం జ్యోతి, కార్యదర్శి వేణుగోపాల్, ఆశకార్యకర్తలు మద్దెల లావణ్య, అన్నపూర్ణ, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లో ఘనంగా మూడవరోజు బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల, సెప్టెంబర్ 23,అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ లోని జంభి చెట్టు సమీపంలోని మహిళ కిట్టి పార్టీ వారి ఆధ్వర్యంలో మూడవ రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పెద్దల అమావాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో మొదలై తొమ్మిది రోజులు రోజుల పాటు మహిళలు చిన్నపిల్లలు ఒక చోట బతుకమ్మ ను ఉంచి రౌండ్ గా మూడవరోజు బతుకమ్మ అడుకున్నారు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి తెలంగాణ వేషధారణతో బతుకమ్మలుఒక చోట చేర్చి చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి సాంప్రదాయ గీతాలు పాడుతూ దాండియా కోలాటాలు ఆడుతూ నృత్యాలతో సంబరాలు చేసుకున్నారు

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి రేపు (24/ 9 /2025) ఉదయం 10:30 కు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** ఖమ్మం నగరం ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న కార్యాలయానికి, విచేస్తున్నారు రోస్టర్ విధానంతో జరిగిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, మాలలు తీవ్రంగా నష్టపోయారు సుప్రీంకోర్టు సూచనలు పట్టించుకోకుండా వన్ మెన్ కమిషన్ రిపోర్టు ప్రతిపక్షాలకు ఇవ్వకుండా ఏకసభ్య కమిషన్ నిర్ణయాన్ని తీసుకొని చట్టసభలలో బిల్లు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ,బిల్లుకు మద్దతు ఇచ్చిన ప్రతిపక్ష పార్టీలను మాల మహానాడు తీవ్రంగా విమర్శిస్తుంది .ఇట్టి విషయంపై మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ,మాలలను ఏకం చేసి మాలలపై జరుగుతున్నటువంటి కుట్రను తిప్పి కొట్టాలని మలిదశ ఉద్యమానికి సిద్ధం కావాలని, లేని పక్షంలో రిజర్వేషన్లు తొలగించే కుట్ర దేశవ్యాప్తంగా జరుగుతుంది కనుక మాలలు మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యోగస్తులు, రైతులు ,మహిళలు విద్యార్థులు చైతన్యవంతులై మాలలపై జరుగుతున్న కుట్రను పసిగట్టి బయటపెట్టేందుకు ఖమ్మం జిల్లా లో మాలలకు జరిగిన అన్యాయంపై సదస్సుకు విచ్చేస్తున్నారు ఈ సదస్సుకు జిల్లాలోని మాలలు అందరూ విచ్చేసి ఈ సదస్సును జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాను . కొర్లపాటి చిరంజీవి, జిల్లా అధ్యక్షులు మాల మహానాడు, ఖమ్మం జిల్లా

## శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో దుర్గాదేవి అమ్మవారి దర్శనము




**ఎల్బీనగర్ అక్షర రేఖ ప్రతినిధి** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవరాత్రులలో రెండవ రోజైన నేడు ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ దుర్గాదేవి అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలని అన్నారు.రేపు రెండవ రోజున శ్రీ గాయత్రి దేవి అలంకారములో దర్శనమివ్వనున్నారు అని అన్నారు

## కోట మైసమ్మ తల్లి ఆలయంలో గాయత్రీ దేవిగా అమ్మవారు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రులులో రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా అవతారంతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కోట మైసమ్మ తల్లి ఆలయ చైర్మన్ లగడపాటి నెహ్రూ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ప్రతి ఏడాది ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరగటం ఆనవాయితీ. అందులో భాగంగా భక్తులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.

## సువర్ణ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గో పూజ



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్23, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలో దరూర్ రామాలయం కల్యాణ వేదిక ఆవరణలో జరుగుతున్న దుర్గ దేవి శరణవ్రత్రుల ఉత్సావలలో భాగంగా రెండవ రోజున అమ్మవారి ఆవరణలో భవనిలచే గో పూజ ఘన గా నిర్వహించారు అలాగే రాత్రి నక్షత్ర హారతిని వేడుకలా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భవానిలతో పాటు భక్తులు పాల్గోన్నారు

## మాదిగ వాణి పడే. 266.సర్వే నెంబర్ లో గల 5 ఎకరాల 25 గుంటలు. విస్తీర్ణం. అందరికీ చెందాల్సిందే ఏ ఒక్కరి సొంతం కాదు.

గారికి వినతి పత్రం అందజేస్తున్న బాధితు లు

2 66 సర్వే నెంబర్లు ఎలాంటి లావాదేవీలు జరపవద్దని



**అక్షర రేఖ ప్రతినిధి యాచారం సెప్టెంబర్ 23 .9. 2025** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తులేకుర్ద్ గ్రామంలో కులముకు చెందిన ( కొనింటి ) మస్కు కుటుంబం వారము మా గ్రామంలో ఉన్న ఎస్సీ కులం కు చెందిన వారం అందరము మస్కు వంశమునకు చెందిన వారమే కానీ పూర్వకాలంలో మా కుటుంబాలు ఎక్కువ కావడం చేత 3. భాగాలు వరుసగా 1. కొన్నింటి.2 నాగని.3. పుం డు. గా విభజించబడినవి. ఇలా విభజించబడిన 3. భాగములకు మాకు పూర్వకాలంలో వివిధ రూపాలుగా అనగా కులవృత్తుల ద్వారా పొందిన ఇనాము భూములను సమానంగా పంచుకొని వ్యవసాయం చేసుకునే వారిని. అయితే ఇట్టి భూములను ప్రభుత్వం రికార్డులో3 భాగాలకు భాగానికి ఒక్కరి పేరు మీద నమోదు చేయడం జరిగింది అయితే మా కొనింటి భాగానికి వచ్చిన భూమి సర్వే నంబర్ 414లో ఒక ఎకరం 03. గుంటలు. సర్వే నంబర్ 393లో ఒకేకరం 29 గుంటలు. సర్వే నంబర్లు 2 66లో1 ఎకరం 35 గుంటలు భూమి మా కొనింటి కుటుంబానికి చెందిన కీ. శే. సోమని ముత్తయ్య గారి పేరు మీద రికార్డులో ఉన్నది ఇట్టి భూములపై 1992 లో మా కొనింటి కుటుంబానికి చెందిన 11 మందికి రావడం జరిగింది. దీని ఆధారంగా 2006 లో కొనింటి కుటుంబం అందరి తరపున లో ఉన్న 11 మంది సర్వే నంబర్ 414 లో 1 ఎకరం 03 గుంటలు. 393లో 1 ఎకరం 29 గుంటల భూమిని ( ఇబ్రహీంపట్నం) లో డాక్యుమెంట్ నెం.7199/2006) మీ వేయడం జరిగింది వచ్చిన సొమ్మును ఆయా భాగాలుగా పంచుకోవడం జరిగింది. అయితే ఇక గుంటల భూమిని మాకు (కొనింటి) ఎవరికి తెలియకుండా కీ. శే. సోమని ముత్తయ్య గారి కుమారులు 1. కీ. శే. సోమని సాయిలు గారి వారసులు.2. కీ.శే. సోమని జంగయ్య గారి వారసుడు.3. ఎం ఎం సామిల్ గార్లు. తమే సోమని ముత్తయ్య గారి వారసులం అని చెప్పి దాదాపు 42 కుటుంబాలకు చెందించిన ఇట్టి ఇనాం భూమి ని అక్రమంగా తమ పేర్ల మీద మార్పిడి చేసుకొని ఎకరం భూమి కోటి రూపాయలకు అమ్ముకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే వారి పాలి భాగస్తులకు భాగం ఇమ్మని చెప్పినందుకు సామెల్ తప్పుడు కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పుతున్నాడు . మళ్లీ ఇప్పుడు అక్రమంగా 42 కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారు. ఇలాగే చేసుకుంటూ పోతే పరిస్థితులు మారే అవకాశం ఉంది మా భాగం ఇవ్వాల్సిందే కదా ఎవరి సొత్తు అని నీ ఇష్టం వచ్చినట్టు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు కనుక కావున వీటి విషయంలో మాకు సహకరించవలసిందిగా కోరుచున్నాము అందరూ

## భారత ప్రధాన న్యాయమూర్తిని కించపరిచిన న్యాయవాదుల లైసెన్స్ రద్దు చేయాలి

– ఎస్సి, ఎస్టీ అడ్వకేట్స్ అసోసియేషన్



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 23, సిద్దిపేట ప్రతినిధి.** నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం– తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహ రెడ్డి హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహ రెడ్డికి సిద్ధిపేట బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ మరియు ఎస్సి, ఎస్టీ అడ్వకేట్స్ అసోసియేషన్ న్యాయవాదులు మరియు హైకోర్టు అడ్వకేట్స్ కలిసి భారత ప్రధాన న్యాయమూర్తిపై అనుచిత హఖ్యలు చేసి అవమానించిన సిద్ధిపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు పొద్దుటూరి శ్రీకాంత్ వైశ్య, ఎం. మురళి మోహన్ రావు బ్రాహ్మణ న్యాయవాదులపై పిర్యాదు చేశారు. సదరు న్యాయవాదులు కనకము సింహాసనమున, వెనుకటి ఊరి శూనకాలు మలము తినేవి, వెనకటి శూనకాలు మళ్ళీ వస్తాయి అనుకోలేదు, ప్రస్తుతానికి ఢిల్లీలో ఒకటి లభ్యమైనదని, రెండేళ్ళకోసం మొన్ననే ఓ శూనకాన్ని కుర్చీలో కూర్చుండబెట్టారు, అతి తెలివి మాటలు మాట్లాడం దాని అలవాటు అని అసభ్య పదజాలంతో భారత ప్రధాన న్యాయమూర్తిని కించపరుస్తూ దూషించారని, కుల మతోన్మాదముతో అడిగిన న్యాయవాదులపై అహంకారపూరీత దొరనితో అనుసరించారని తెలిపారు. సిద్ధిపేట పోలీస్ స్టేషన్ నందు వారిపై కేసు నమోదయ్యిందని, వారి యొక్క ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. హైకోర్టు నందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు ను, అడిషినల్ అడ్వకేట్ జనరల్ తెరా రజినీకాంత్ ను కలిసి విజప్తి చేశారు. ఇట్టి పిర్యాదుపై బార్ కౌన్సిల్ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ అడ్వకేట్స్ కొమ్ము ప్రవీణ్ కుమార్, పోలె విష్ణు, చందులాపురం భూపతి, సిద్ధిపేట న్యాయవాదులు ఎ. బాపురావు, కర్రోళ్ల రవిబాబు,యాదగిరి, పల్లెటూరి ప్రసాద్, బత్తుల రాజు, పత్రి ప్రకాశ్, పర్వతం రాములు, జేరిపోతుల యాదగిరి, బైరి ప్రవీణ్, రాగుల బాబు, ఎర్ర సాగర్,బాల్ రాజ్, అశోక్, శంకర్, ఎల్లం, ప్రవీణ్, పుణేందర్, యెలా బాలరాజు, శ్రీనివాస్, దుబ్బ రాజశేఖర్, శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి సిద్దిపేట పర్యటన.

**అక్షర రేఖన్యూస్, సెప్టెంబర్ 23, సిద్దిపేట ప్రతినిధి.** మంగళవారం రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సిద్దిపేట పట్టణంలోని 37 వ వార్డు అంబేద్కర్ నగర్ మరియు సిద్దిపేట అర్బన్ మండలం ఎంసాన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారిని సన్మానించారు. ఎన్సాన్పల్లిలో లబ్ధిదారులతో కలిసి సహ భక్తి భోజనం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఇతర అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ :- నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ముఖంలో ఆనందం చూసి సంతోషం వేస్తుంది. పారదర్శకంగా పేదలలో నిరుపేదల ను ఇందిరమ్మ లబ్ధిదారులుగా ఎంపిక చేసాము. 37వ వార్డులో 78 ఇండ్లు, ఎంసాన్ పల్లి లో 127 ఇండ్లు మంజూరు చేశాము. సిద్దిపేటలో లబ్ధిదారులు బెస్ట్ క్వాలిటీగా ఇళ్లను నిర్మించుకుంటున్నారు వారికి అభినందనలు. మరింత వేగంగా ఇండ్లను నిర్మించుకోవాలి, అధికారులు పర్యవేక్షించాలి. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఎక్కడ కూడా ఆపడం లేదు. ఆటోమేటిక్గా డబ్బులు వేస్తున్నాం. 600 స్క్వేర్ ఫీట్లలోపు మాత్రమే ఇండ్లను నిర్మించుకోవాలి. ఎక్కువ స్థలంలో నిర్మించుకుంటే బిల్లులు రావు. బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, వాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మరొక లక్ష, స్లాబు వేసుకున్న తర్వాత రెండు లక్షలు, చివరిగా మరో లక్ష రూపాయలు వేస్తున్నాము. గడిచిన 10 ఏళ్లలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరలేదు. పేద ప్రజల అవసరాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మా ప్రభుత్వం మంజూరు చేసింది. ముఖ్యమంత్రి సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి సమస్యలు లేకుండా లబ్ధిదారులతో మాట్లాడుతున్నాము. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నాకు వచ్చే అర్జీలలో 70% ఆర్జీలలో ఇందిరమ్మ ఇల్లు కావాలనే అడుగుతున్నారు. డిసెంబర్ తర్వాత సిద్దిపేట నియోజకవర్గానికి మరో 3500 ఇండ్లు మంజూరు చేయిస్తా. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రాకుండా మైనింగ్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి సిద్దిపేటలో ఇసుక బజారును ఏర్పాటు చేస్తా. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం, ఐదు లక్షల నుండి 10 లక్షలు వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పెంపు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నాము. పదివేల మంది ఉపాధ్యాయుల నియామకం చేశాము నియామకం చేశాము.రాష్ట్రవ్యాప్తంగా అన్ని విధాలుగా పేద ప్రజల అభివృద్ధి







ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కాళేశ్వరానికి బదులుగా తక్కువ ఖర్చులో గ్రావిటీ ద్వారా నీరందించే తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

## ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మేడారం

వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు వారికి ఆశీర్వచనం అందించారు.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , గిరిజన ప్రాంత ఎంపీలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు,మన వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ కూడా పాల్గొన్నారు

## పన్నులు తగ్గడంతో మారుతీ సుజుకి, హ్యూండాయ్ కార్ల కోసం రికార్డు బుకింగ్‌లు

జీఎస్టీ పన్నులు తగ్గడంతో పాటు పండుగ సీజన్, కంపెనీలు ధరలు సవరించడంతో ఈ ఏడాదికి వాహన పరిశ్రమ రికార్డు స్థాయిలో డిమాండ్‌ను చూస్తోంది. ఇప్పటికే మారుతీ సుజుకి, హ్యూండాయ్ మోటార్ ఇండియా ఊహించని స్థాయిలో బుకింగ్‌లు సాధించామని వెల్లడించాయి. దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇప్పటికే అత్యధిక ఎంక్వైరీలు, బుకింగ్‌లు అందుకున్నామని తెలిపింది. గత 35 ఏళ్లలో చూడని స్థాయిలో జీఎస్టీ తగ్గింపు నిర్ణయం అమలులోకి రావడంతో సోమవారం మొదటిరోజే 80,000 ఎంక్వైరీలు వచ్చాయని, 25,000 కంటే ఎక్కువ కార్లను డెలివరీ చేశామని వెల్లడించింది. ఇప్పటివరకు 75,000 బుకింగ్‌లు వచ్చాయని, రోజుకు 15 వేల బుకింగ్‌లు జరుగుతున్నాయి. త్వరలో మేము 30,000 డెలివరీలు ఇవ్వగలమని, ఇప్పటివరకు బుకింగ్‌లు సాధారణంగా వచ్చే దానికంటే 50 శాతం ఎక్కువ బుకింగ్‌లు అవుతున్నాయని మారుతీ సుజుకి మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ అన్నారు. హ్యూండాయ్ మోటార్ సైతం నవరాత్రి మొదటి రోజు కావడంతో ఐదేళ్లలోనే అత్యధిక సింగిల్-డే బిల్లింగ్ జరిగినట్టు కంపెనీ హోల్-టైమ్ డైరెక్టర్, సీఓఓ తరుణ్ గార్గ్ పేర్కొన్నారు.

## తగ్గిన ఉత్పత్తులతో 'జీఎస్టీ స్టోర్' ప్రత్యేక సెక్షన్ ప్రారంభించిన అమెజాన్

కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేసిన జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి కస్టమర్లకు ప్రయోజనాలను అందించేందుకు ఈ-కామర్స్ సంస్థలు చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే అమెజాన్ ఇండియా కూడా తగ్గిన పన్నుల గురించి కస్టమర్లకు తెలిసేలా ప్రత్యేక సెక్షన్‌ను తీసుకొచ్చింది. పన్నులు తగ్గిన ఉత్పత్తులు విడిగా కనిపించేలా 'జీఎస్టీ స్టోర్ ' పేరుతో సెక్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎలక్ట్రానిక్స్,

## జీఎస్టీ మార్పు చేరుప్పులతో రాష్ట్రాలకు కలిగే నష్టాన్ని కేంద్రమే భరించాలి

ఁజీఎస్టీతగ్గింపువినియోగదారులకు చేరాలి.

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 23, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్లో మంగళ వారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ యూపీ ఏ ప్రభుత్వం పన్నుల విధానం సరళీకృతం చేయాలని, వినియోగదారుల పై పన్ను భారం తగ్గించాలనే లక్ష్యం పన్నుల విధానం రూపొందించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన జీ ఎస్ టి పన్నుల విధానం పై వాస్తవాలను గ్రహించడం సంతోషకరం.కేంద్ర ప్రభుత్వం జీ ఎస్టీ పన్నులు ఇప్పుడు తగ్గించామని చెప్పున్నారు అంటే గతంలో అధిక పన్నుల భారం వేశామని చెప్పకనే చెప్తోంది. వినియోగదారులు ఎనిమిదేళ్లుగా ఆర్థిక భారం మోస్తున్నారు. జీ ఎస్ టి స్లాబులు 5,18, 40 స్లాబులు గా ఏర్పాటు చేయడం పై ఆహ్వానిస్తున్నాం.ప్రతి వస్తువు పై గతంలో ఎంత రేటు ఉండే ఎంత తగ్గించారని వంటి వివరాలతో దుకాణం ఎదుట బోర్డు ఏర్పాటు చేయాలి.ఓల్డ్ స్టాక్ పేరిట పాత పన్ను విధానం తో వినియోగదారుడి పై భారం మోపుతుండడం సరికాదు.జీ ఎస్ టి పన్నుల విధానం పై జిల్లా పరిపాలన అధికార యంత్రాంగం పర్యవేక్షించాలి.జీ ఎస్టీ తగ్గింపు ఫలాలు వినియోగదారులకు చేరాలి.నూతన జీ ఎస్టీ అమలుతో ఆదాయం కోల్పోతున్న రాష్ట్రాలకు కేంద్రం ఆదాయం సమకూర్చాలి.రాష్ట్రాలకు పన్నుల్లో రాష్ట్రాలకు 60 వాటా కేటాయించాలి. పెట్రోల్, డీజిల్ పన్నులతో ప్రతి వస్తువు పై భారం పడుతుంది. పొగాకు, మాదక ద్రవ్యాల పై 40 శాతం స్లాబులో చేర్చడం పై ఎవరికి భిన్నాభిప్రాయం లేదు.కేంద్రం, రాష్ట్రాలు పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న పన్నులు 50 శాతం దాటుతున్నాయి.పొగాకు, మాదకద్రవ్యాల పై విధించే జీ ఎస్టీ పన్ను కన్నా పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న పన్నులు అధికం గా ఉన్నాయి.కేంద్రం, రాష్ట్రాలు వినియోగదారుల సంక్షేమాన్ని ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాలి.పెట్రోల్, డీజిల్ లగ్జరీ




వస్తువులు కాదు.నిత్యావసర వస్తువుల ధరలు కూడా, పెట్రోల్, డీజిల్ ధరల పై ఆధారపడి ఉన్నాయి.18 శాతానికి తగ్గించడం సంతోషం.పన్నుల్లో రాష్ట్రాలకు 60 కేంద్రానికి 40 పన్నులు కేటాయించాలి.వినియోగదారుల పై పన్నుల భారం తగ్గించాలనే ఆలోచననే పెద్ద సంక్షేమ పథకం.క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయం మేరకు ప్రధాని మోడీ చొరవ తీసుకొని, పెట్రోల్, డీజిల్ పై ఒకే దేశం ఒకే పన్ను విధానం అమలు చేయాలి .వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెట్రోల్, డీజిల్ 18 శాతం జీ ఎస్టీ స్లాబ్ లో చేర్చాలి.జీ ఎస్టీ అమలుతో రాష్ట్రాలు తమ ఆదాయం కోల్పోతున్నామనే భావన లేకుండా కేంద్ర పన్నుల వాటాలో 60 రాష్ట్రాలకు కేటాయించాలి. రాష్ట్రాలు స్వయం సంవృద్ధి సాధించే దిశగా కేంద్రం చొరవ తీసుకోవాలి.జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ప్రతి వ్యాపార సంస్థ ఎదుట నూతన పన్ను విధానం ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి.పాత పన్నులు రెట్లు, జీ ఎస్టీ రేట్ల అమలు వినియోగదారుడికి తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలి.జీ ఎస్టీ పన్నుల విధానం లబ్ది వినియోగదారులకు చేరేలా పర్యవేక్షించాలని జీవన్ రెడ్డి జీల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## తెలుగు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నూతన కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక...




2025%-% 2027వ సంవత్సరానికి "తెలుగు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్" నూతన కార్యవర్గం సారధులు ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్‌గా ఏ.ప్రసాదరావు (సోనోపిక్స్ ప్రసాద్) వైస్ ప్రెసిడెంట్‌గా పి.ప్రభాకర్, యన్.అశోక్‌లు ఎన్నికవ్వగా జనరల్ సెక్రటరీగా యం.వినోద్‌బాల జాయింట్ సెక్రటరీలుగా నటుడు నిర్మాత కె.వి శ్రీరామ్, గుత్తా వెంకటేశ్వరరావు, ట్రెజరర్‌గా డి.వై చౌదరి ఎన్నికయ్యారు. గత 14 ఏళ్లుగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ సభ్యులకు ఉపయోగపడే విధంగా వాలంటీర్గా గా పనులు చేసి అందరితో శహభాష్ అనిపించుకునే ఏకైక యూనియన్ మాది అని ప్రెసిడెంట్ ప్రసాద్‌రావు అన్నారు. ఎటువంటి ఎన్నికల హడావిడి లేకుండా, రాగద్వేషాలు లేకుండా ఏకగ్రీవంగా తమ సభ్యులను ఎన్నుకుంటున్న ఏకైక యూనియన్ మా టిటిడిఓపిసి సంస్థ అన్నారు జనరల్ సెక్రటరీ వినోద్‌బాల. ఈ కౌన్సిల్‌లో దాదాపు 200 మంది నిర్మాతలు ఉన్నారు. అందరూ యాక్టివ్‌గా ఉంటూ వందలమందికి ఉపాధి కల్పించటంలో అనేక యూనియన్ల కంటే సౌతిండియాలోనే అతి పెద్ద సంస్థ మాది అన్నారు నటుడు నిర్మాత ఈటీవి ప్రభాకర్. మా యూనియన్‌కి సొంత భవనంతో మరి కొన్ని స్థిరాస్తులు ఉండటంతో మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారు మా యూనియన్ సభ్యులు అన్నారు ట్రెజరర్ డి.వి చౌదరి. మా యూనియన్ సభ్యులకి ఎటువంటి ఆపద వచ్చిన మేమందరం కలిసి కట్టుగా మాట్లాడుకుని డెసిషన్ తీసుకుంటామని అందుకే మాలో మాకు పెద్దగా వివాదాలు ఉండవని అన్నారు నటుడు నిర్మాత కె.వి శ్రీరామ్. వీరితో పాటు హానరబుల్ ఎడ్వైజర్‌గా కె.రమేష్ బాబుని నియమించటం జరిగింది. నూతన కార్యవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీస్‌గా కెవి.కిరణ్ కుమార్, స్వాతి కె బాలినేని, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా యాటా. సత్యనారాయణ, వి.వెంకటేశ్వరరావు, జి.తాండవకృష్ణ, అనిల్ కడియాల, పి.ప్రేమ్‌సాగర్, పద్మిని నాదెళ్ల, కో ఆపరేటడ్ మెంబర్స్‌గా హెచ్.శ్రీనివాస్, ఎస్.సర్వేశ్వర్ రెడ్డి, కొల్లి ప్రవీణ్ చంద్ర, కె.భరత్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. మన టీవి సినిమా ఇండస్ట్రీలో ఎటువంటి విపత్తులు సంభవించిన మేమందరం కలిసి పనిచేస్తామని 2011లో ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉంటూ ఎంతోమందికి మేలు చేసిన దాసరి నారాయణరావు గారి సమక్షంలో ఏర్పడిన యూనియన్ మాది. ఆయన గుర్తుగా మరిన్ని మంచి కార్యక్రమాలతో మా కార్యవర్గం ముందుకు సాగేవిధంగా ఉంటుందని మేమందరం మాట ఇస్తున్నాం అని సమావేశంలో మాట్లాడారు "తెలుగు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్" సభ్యులు. తెలిపారు..

## గాయత్రి దేవిగా రెండో రోజు అమ్మ వారి దర్శనం.



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 23, సిద్దిపేట ప్రతినిధి.** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి రెండవ రూపం శ్రీ గాయత్రీ దేవి అలంకారణలో దర్శనం ఇస్తారు సర్వ మానవాళి కి ఆధ్యాత్మిక ఆనందం ఆరోగ్య దాయకమైన వరాలు ప్రసాదించే అమ్మవారి గాయత్రి మంత్ర విశిష్టతను అందరూ తెలుసుకోవాలని కాంక్షిస్తూ సదా మీ శ్రేయోభిలాషి మానవతా వాది అధ్యత్మిక వ్యక్తి పెంటం స్వామి ప్రతి ఒక్కరు నవరాత్రులలో అమ్మవారిని పూజించి అమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ మీద ఉండే విధంగా చూసుకోవాలని ప్రతి రోజు ఒక్కో రూపం లో దర్శనం ఇచ్చే మన దుర్గ మాత ను శ్రీ సాయి నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి కృప కు పాత్రులు కావాలని కోరుతున్నాం శ్రీ సాయి నగర్ అసోసియేషన్ సభ్యులు.

## ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దంపతులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 23** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మూడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో కలెక్టర్ సతీమణితో కలిసి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం విద్యార్థినులు, వైద్య శాఖ ఉద్యోగినులు, సిబ్బంది, అందరూ పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

## ఆత్మగౌరవం మనిషికి గొప్ప వరం



**జగిత్యాల, సెప్టెంబర్ 23, అక్షరరేఖ న్యూస్** రెండు జీవితాలు అంటే ఆడ మగ వివాహంచేసుకుని ఒకటైనంతమాత్రాన ఎవరి ఆత్మ గౌరవానికి భంగం రాదు అలా నడుచుకోవలసిన బాధ్యత ఆ ఇద్దరిమీద ఉంటుంది వివాహం అనేది రెండు నదుల మధ్యన నిర్మించిన వారధి లాంటిది అదే తాళి వారధి కంటే బలమైనది దాని పవిత్రతను కాపాడుతూ ఇద్దరు కలిసి బ్రతకాలిఈ సృష్టిలో ఆడ మగ ఇద్దరు సమానమే ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ కాదు కేవలం కలసి బ్రతకడం కోసమే ఇద్దరు సృష్టించబడ్డారు ఆడ మగ లేకపోతే అసలు సృష్టే లేదు ఉదాహరణ మీ అమ్మ నాన్న లేకపోతే మీ పుట్టుకే లేదు వివాహం చేసుకోవడం హిందూ ధర్మం మీ అమ్మ నాన్నలు చనిపోయాక వారికి ముక్తి కలగాలంటే మీరు వివాహం చేసుకుని మీ భార్యాభర్తలు వారికి అంత్యక్రియలతో పాటు తదితర కార్యక్రమాలు శాస్త్రోత్తంగా జరిపించాలి పరిష్కారం లేని సమస్యలంటూ ఈ భూమి మీద లేనే లేవు కాస్త ఓపిక తెలివి వుంటే చాలుడబ్బు ని మీరు సంపాదించాలి కాని డబ్బు మీ జీవితాలతో ఆడుకోకూడదు సృష్టికి మూలం స్త్రీపురుషులు వారిరువురి కోసమే ఈ ప్రకృతి సృష్టించబడింది ఆడ మగ మధ్య ఆకర్షణ ఉండి తీరాలి అది ప్రకృతి ధర్మం ఆ ఆకర్షణ వివాహ బంధం ద్వారా వారిని ఒకటిగా చేసి దాంపత్య జీవితం అనుభవించడానికి మార్గం సుగమం చేస్తుందిజీవితం ఎన్నో బంధాలతో పెనవేసుకొన్నా వివాహబంధం మే గొప్ప బంధం మిగతాబంధాలన్నీ దాని తరువాతే కాబట్టి వాస్తవాన్ని గ్రహించి వివాహం చేసుకోవాలని నేటి యువతను కోరుతున్నాను. బి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సెల్ 91333 20425

## కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ను కలిసిన రాకింగ్ స్టార్ మంచు మనోజ్



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ను కలిశారు. మనోజ్ తన సతీమణి భూమా మౌనికతో కలిసి శివరాజ్ కుమార్ కుటుంబ సభ్యులను మీట్ అయ్యారు. మనోజ్, శివరాజ్ కుమార్ కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉంది. మనోజ్, శివరాజ్ కుమార్ కుటుంబ సభ్యుల ఫ్రెండ్లీ మీటింగ్ ఫొటోస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మనోజ్, శివరాజ్ కుమార్ ఫ్యాన్స్ ఈ ఫొటోస్ ను షేర్ చేస్తున్నారు. క్యాన్సర్ కు చికిత్స తీసుకుని కోలుకుంటున్న శివరాజ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని మనోజ్ అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని మనోజ్ ఆకాంక్షించారు. ఇటీవల మిరాయ్ సినిమాతో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్నారు మనోజ్. ఈ నేపథ్యంలో మనోజ్ కు శుభాకాంక్షలు తెలిపారు శివరాజ్ కుమార్.

# వారాంతంలోగా నోటిఫికేషన్!

-మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంక్షేమ శాఖ లేదా ప్రణాళిక శాఖ జీవో జారీ చేసిన తర్వాత, దీని ఆధారంగా పంచాయతీరాజ్ అధికారులు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లపై జీవో జారీ చేస్తారని అంటున్నారు.

**రిజర్వేషన్లు బయటకు పొక్కొద్దు..**

మంగళవారం కల్లా ఎంపీటీసీ స్థానాలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలు, వార్డు స భ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో అర్ధరాత్రి దాకా జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దీనికి సంబంధించిన కసరత్తు పూర్తిచేసిన అధికారులు, సిబ్బంది.. ఆ మేరకు నివేదికలను సీల్డ్‌కవర్లలో జిల్లా కలెక్టర్లకు అందజేసినట్టు సమాచారం. ఖరారు చేసిన రిజర్వేషన్లను ఎట్టిపరిస్థితుల్లోనూ బయటికి వెల్లడించవద్దని అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో వీటిపై వివరాలు చెప్పడానికి పీఆర్ ఆర్‌డీ అధికారులు, సిబ్బంది నిరాకరిస్తున్నారు. కాగా క్షేత్రస్థాయిలో వార్డులు, సర్పంచ్‌ల రిజర్వేషన్ల ప్రక్రియను జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉండడంతో వీటి ఖరారుకు అధిక సమయం పట్టినట్టు తెలుస్తోంది.

**వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు కూడా..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో జారీ చేశాక...జిల్లాల్లో ఇప్పటికే సిద్ధం చేసిన రిజర్వేషన్ల జాబితాలను పరిశీస్తారు. ఏమైనా మార్పు చేర్పులుంటే సరి చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. తొలుత ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేయాలని కలెక్టర్లకు ఉన్నతాధికారులు సూచించారు. అయితే వీటితో పాటు వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు కూడా పూర్తి చేయాలనే ఆదేశాలతో.. వాటిని కూడా జిల్లా, మండల, గ్రామ అధికారులు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. జిల్లా పరిషత్ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ కమిషనర్ ఖరారు చేయాల్సి ఉండగా, అది కూడా పూర్తయినట్టు ప్రచారం జరుగుతోంది.




**రాజకీయంగా ప్రయోజనం పొందేందుకు...**

ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున.. దీని ద్వారా అధికార పార్టీకి ఈ ఎన్నికల్లో పూర్తి లబ్ధి చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెజారిటీ జెడ్పీలు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో గెలిచుకునేందుకు వీలుగా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ వారం లోగా నోటిఫికేషన్ వెలువడితే..మూడు వారాల వ్యవధిలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికలు పూర్తిచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇవి ముగిశాక కొన్నిరోజుల అంతరంతో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఆ తర్వాత మూడు వారాల వ్యవధిలోనే ఆ ప్రక్రియ ముగించాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఒకవేళ నెలాఖరులోగా నోటిఫికేషన్ సాధ్యం కాని పక్షంలో..కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇంతవరకు జరిపిన కసరత్తుకు సంబంధించిన వివరాలు హైకోర్టుకు తెలియజేసి మరింత సమయం కోరే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది.

**రిజర్వేషన్లు ఇలా..!**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చూస్తే..జిల్లా ప్రజా పరిషత్‌లు (జెడ్పీపీలు) 31, జెడ్పీటీసీ స్థానాలు 565 , మండల ప్రజాపరిషత్‌లు 565, ఎంపీటీసీ స్థానాలు 5,763, గ్రామపంచాయతీలు%-% 12,760, వార్డుల సంఖ్య 1,12,534 గా ఖరారు అయ్యాయి. తెలంగాణ ఏర్పాటయ్యాక 2019లో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570, ఎంపీటీసీలు 5,817, గ్రామపంచాయతీలు 12,848గా ఉన్నాయి. అయితే ఇప్పుడు 1 జెడ్పీపీ, 5 జెడ్పీటీసీ, 5 ఎంపీపీలు, 54 ఎంపీటీసీ స్థానాలు, 185 గ్రామ పంచాయతీలు తగ్గాయి. మేడ్చల్%-%మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది. ఒక జెడ్పీపీ, 4 జెడ్పీటీసీల సంఖ్య తగ్గుదలకు ఇది కారణంగా నిలుస్తోంది.


# ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం నిర్మాణానికి కేంద్రం ఓకే!

హైదరాబాద్

రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం నిర్మాణ విషయంపై స్పష్టత వచ్చింది! రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం ఈ మార్గాన్నీ నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్‌మెంట్‌ను మరోసారి పరిశీలించాలని భావిస్తోంది. ఆ తర్వాత దక్షిణ భాగాన్ని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ (మోర్త్) పరిధిలో చేపట్టాలనే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదే విషయాన్ని తాజాగా సోమవారం రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న ఢిల్లీ అధికారులు సీఎం రేవంత్‌కు తెలిపారు. అంటే ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా కేంద్రమే నిర్మించనుంది. ప్రస్తుతం ఉత్తర భాగం నిర్మాణాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) పరిధిలో చేపడుతున్నారు. దక్షిణ భాగాన్ని మోర్త్ పరిధిలో చేపట్టాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసిన 201 కిలోమీటర్ల దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను కేంద్రానికి సమర్పించగా.. తాజాగా మరోసారి పూర్తి వివరాలతో కూడిన అలైన్‌మెంట్‌ను నివేదించనున్నారు. దాన్ని పరిశీలించిన తర్వాత ఈ మార్గాన్ని మోర్త్, ఎన్‌హెచ్‌ఏఐల్లో దేని పరిధిలో చేపట్టాలనేదానిపై స్పష్టత వస్తుందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా నిర్మించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసింది. భూముల సేకరణకు సహకరించడంతో పాటు చెల్లించాల్సిన పరిహారంలో రాష్ట్ర వాటాగా 50 శాతం ఇస్తామని తెలిపింది. ఈ క్రమంలోనే కేంద్రం దక్షిణ భాగం రహదారిని నిర్మించేందుకు సమ్మతించినట్లు సమాచారం. అయితే ఈ రహదారి మంజూరైన సమయంలో ప్రాథమిక అలైన్‌మెంట్ ప్రకారం 189 కి.మీ. దూరం ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం 11 కి.మీ. పెరిగి 201 కి.మీ.కు చేరింది. దాని ప్రకారమే రహదారిని నిర్మించాలంటూ కేంద్రాన్ని కోరుతోంది. అంతేకాకుండా ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగానికి అవసరమైన భూములనూ సేకరిస్తే ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని, నిర్మాణ వ్యయంలోనూ మార్పులుండవని తెలిపింది.

**దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఇలా..**

దక్షిణ భాగం కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు రకాల అలైన్‌మెంట్లను రూపొందించింది. మొదటి ప్రతిపాదన 189.5 కి.మీ., రెండోది 201 కి.మీ., మూడోది 218 కి.మీ.గా ఉంది. మొదటి ప్రతిపాదనలో 96 శాతం వ్యవసాయ భూమి, 3 శాతం నిర్మాణాలు ఉండగా.. మూడో దాంట్లోనూ అంతే ఉన్నాయి. రెండో ప్రతిపాదనలో 99% వ్యవసాయ భూములు, ఒక శాతం నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదనలో అటవీ భూములు లేవు. మొదటి, మూడో ప్రతిపాదనకు వెళితే అటవీ అనుమతులు తీసుకోవాల్సి ఉన్నందున.. రాష్ట్ర మంత్రివర్గం రెండో ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఇందులో కేవలం పర్యావరణ అనుమతులు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. రెండో అలైన్‌మెంట్‌లో 2,010 హెక్టార్ల భూమి అవసరం ఉంటుందని, 55 నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుందని తేల్చారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలతోపాటు కొత్త వాటిని అనుసంధానించవచ్చని భావించిన ప్రభుత్వం రెండో అలైన్‌మెంట్‌ను ఆమోదించింది. ఈ మార్గంలో నాలుగు జాతీయ రహదారులు, ఒక రాష్ట్ర రహదారి అనుసంధానం కానుంది. చౌటుప్పల్ దగ్గర ప్రారంభమయ్యే ఈ రోడ్డు ఆమనగల్, చేవెళ్ల, వికారాబాద్ మీదుగా సంగారెడ్డి వరకు మొత్తం 201 కి.మీ. ఉండనుంది. దాదాపు 16 గ్రామాలపై ప్రభావం పడనుంది. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగు రోడ్డు, బెంగళూరు హైవేలన్నీ ఈ మార్గంలోనే అధిక భాగం ఉండడంతో ఈ రోడ్డుపై వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు అధికంగా ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. భూ పరిహారం చెల్లింపులు, నిర్మాణం కోసం దాదాపు 16 వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ప్రాథమిక అంచనా.




**అలైన్‌మెంట్‌పై వివాదాలిలా..**

ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలోని కొన్ని ప్రాంతాల్లో భూసేకరణపై, దక్షిణ భాగంలో కొన్ని ప్రాంతాల్లో అలైన్‌మెంట్‌పై కొంత వివాదం జరిగింది. ఉత్తర భాగంలో చౌటుప్పల్ దగ్గర అధికంగా భూములు కోల్పోవాల్సి వస్తోందని, పరిహారం చాలా తక్కువగా ఉందని అక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక దక్షిణ భాగం విషయంలోనూ చౌటుప్పల్ నుంచి కొద్దిగా ముందుకువెళ్లిన తర్వాత అలైన్‌మెంట్ మారిందని, కొంతమంది ప్రయోజనం కోసమే అలా చేశారంటూ రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇటీవల దక్షిణ భాగానికి సంబంధించి హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ ప్రకటించిన తర్వాత ఆ కార్యాలయానికి ఫిర్యాదులు వెల్లువలా వస్తున్నాయి. అలైన్‌మెంట్‌పై ప్రభుత్వం పునరాలోచన చేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## 9 ఏళ్లలో సాగునీటికి రూ.లక్ష కోట్లు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, రెవెన్యూ రాబడులు, ఖర్చులు, రాష్ట్రాల సొంతపన్నుల ఆదాయం, కేంద్రం నుంచి పలు రూపాల్లో అందే సాయం, అప్పులు, చెల్లింపులు, అనివార్యంగా చేయాల్సిన ఖర్చులు ఆ పదేళ్ల కాలంలో ఎలా పెరిగాయి.. అన్ని రాష్ట్రాలు ఎలా ఖర్చు పెట్టాయి.. జీఎస్డీపీలో ఈ రంగాల ఖర్చులు, అప్పుల శాతం ఎంత? ఎఫ్ఆర్‌బీఎం చట్టానికి అనుగుణంగా ఏ రాష్ట్రాలు ఎలా ఖర్చు చేస్తున్నాయనే అంశాలను విశ్లేషించింది. అయితే, తెలంగాణ రాష్ట్రం 2014%-%15 ఆర్థిక సంవత్సరం నుంచి ఏర్పాటైనందున తొమ్మిదేళ్ల గణాంకాలను అందులో పొందుపరిచారు.

**ఒకటిరెండు రంగాలే..**

కాగ్ నివేదిక ప్రకారం అనేక రంగాల్లో దేశంలోని ప్రధాన రాష్ట్రాలతో తెలంగాణ పోటీ పడుతూ తొమ్మిదేళ్ల తన ప్రయాణాన్ని కొనసాగించింది. మొదటి తొమ్మిదేళ్లలో సాగునీరు, విద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యమిచ్చినట్టు రెవెన్యూ, మూలధన ఖర్చుల లెక్కలు వెల్లడిస్తున్నాయి. తొమ్మిదేళ్లలో రూ.1.42 లక్షల కోట్లను మూల ధన వ్యయం కింద ఖర్చు పెట్టగా, రూ.లక్ష కోట్లకు పైగా ఒక్క సాగునీటి రంగంలోనే ఆస్తుల కల్పనకు ఖర్చు చేశారు. ఆ తర్వాత రవాణా రంగంలో రూ.20 వేల కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.11 వేల కోట్లు వెచ్చించారు. విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో మాత్రం మూలధన వ్యయం ఆశించిన మేర జరగలేదు. రెవెన్యూ వ్యయం విషయానికి వస్తే.. విద్యకు రూ.1,08,941 కోట్లు, వ్యవసాయా నికి రూ. 1,08,881 కోట్లు వెచ్చించినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి తొమ్మిదేళ్లలో రూ.76,440 కోట్లు ఖర్చు చేశారు. మూలధన వ్యయంతో కలిపి ఏడాదికి సగటున రూ.9,300 కోట్లు ఖర్చు చేశారని కాగ్ గణాంకాలు చెబుతున్నాయి. ఇక, తొమ్మిదేళ్లలో మొత్తం బడ్జెటరీ ఖర్చు (రెవెన్యూ, మూల ధన వ్యయం కలిపి) రూ.11,68,401 కోట్లు. అందులో విద్య, వైద్యం, సాగునీరు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాలకు రూ.5,34,346 కోట్లు వెచ్చించారు. రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు, పింఛన్లు, అప్పులకు వడ్డీల కింద అనివార్యంగా చేయాల్సిన వాటి కోసం రూ.3,95,941 కోట్లు ఖర్చు పెట్టినట్లు కాగ్ నివేదిక తెలిపింది.

## రైతులను ప్రోత్సహించే పరిశ్రమల ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

లిమిటెడ్ మహేశ్వరంలో రూ.785 కోట్ల పెట్టుబడితో 364 మందికి ఉపాధి కల్పించేలా కొత్త యూనిట్ ప్రారంభించడానికి ముందుకొచ్చింది. తోషిబా కంపెనీ రూ.562 కోట్ల పెట్టుబడితో 554 మందికి ఉపాధి కల్పించడానికి ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, గ్యాస్ ఇన్సులేటివ్ స్విచ్‌గేర్, బుషింగ్స్ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ కంపెనీ రూ.2,398 కోట్ల పెట్టుబడితో 600 మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమను నెలకొల్పుతుంది. ఈ మూడింటికి ఉపసంఘం ఆమోదం తెలిపింది. కోకా కోలా వంటి కంపెనీల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో మామిడి, నారింజ పంటలకు డిమాండ్ ఏర్పడి రాష్ట్ర రైతులకు గణనీయంగా ఆదాయం సమకూరుతుంది" అని చెప్పారు. వివిధ దేశాల నుంచి మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన కంపెనీలు.. ఒప్పందాలు, విధి విధానాలపై మంత్రులు సమీక్షించారు.

## మేడారం జాతరకు

## జాతీయ హోదా ఇవ్వాలి



-మొదటిపేజీ తరువాయి

కేటాయించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్.. ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. పోరాటానికి, పౌరుషానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తిగా నిలుస్తారని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి తల్లులను దర్శించుకుంటున్నానని తెలిపారు. 2023 ఫిబ్రవరి 6న మేడారం సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదం తీసుకుని ఇక్కడి నుంచే పాదయాత్రకు పూనుకున్నానని, దొరల పాలన నుంచి ప్రజాపాలన తీసుకవస్తామని ప్రకటించానని తెలిపారు. ఆ తల్లుల దీవెనలతో ప్రజలు ఆశీర్వదించారని, నేడు అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు.

**గద్దెల పునఃనిర్మాణం గొప్ప అవకాశం..**

సమ్మక్క, సారలమ్మ గద్దెల, ప్రాంగణ అభివృద్ధి పునఃనిర్మాణ కార్యక్రమం తనకు, మంత్రి సీతక్కకు ఈ జన్మలో లభించిన గొప్ప అవకాశమని సీఎం రేవంత్ అన్నారు. ఇది బాధ్యత కాదని, బాధ్యతతో కూడిన భావోద్వేగమని చెప్పారు. ఈ ఆలయ అభివృద్ధికి తాము ఎన్ని కోట్లయినా ఖర్చుపెడతామన్నారు. ప్రకృతి దేవతల చరిత్ర రాబోయే వందల, వేల ఏళ్లు నిలిచి ఉండేలా గద్దెలు, ప్రాంగణం పునఃనిర్మించేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. గిరిజనులు, ఆదివాసీల సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలని ఆలోచనతో పూజారులు, అదివాసీల అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడకు వచ్చానని అన్నారు. ఆదివాసీల సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా పునఃనిర్మాణ పనులు జరపాలనేదే తమ అభిమతమని స్పష్టం చేశారు. అందుకే అభివృద్ధి పనుల్లో ఆదివాసీలనూ భాగస్వాములను చేస్తామన్నారు. సిమెంట్‌తో కట్టిన ఏ కట్టడమైనా వందేళ్ల జీవితకాలమే ఉంటుందని, రాతితో నిర్మిస్తే వందల, వేల ఏళ్ల జీవితకాలం ఉంటుందని సీఎం తెలిపారు. అందుకే సమ్మక్క, సారలమ్మ గద్దెలు, ప్రాంగణాన్ని రాతితో నిర్మించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ పనులను వచ్చే ఏడాది జాతర ప్రారంభానికి ముందే వంద రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఆలయంతో పాటు జంపన్నవాగు, రహదారుల నిర్మాణం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. మాస్టర్ ప్లాన్ డిజైన్ వీడియోను సభా వేదికపై ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. మాస్టర్‌ప్లాన్‌కు సభికుల నుంచి ఆమోదం తీసుకున్నారు.

**ఆదివాసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..**

అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమని సీఎం రేవంత్ అన్నారు. ముఖ్యంగా ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలు, గిరిజనుల ప్రాంతాలను అభివృద్ధిలో ముందుకు నడిపించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు, రాష్ట్రవ్యాప్తంగా 4.50లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేశామని చెప్పారు.

**ఒకే వరుసలో గద్దెలు.. గ్రానైట్‌తో సుందరీకరణ**

మేడారంలో ప్రస్తుతం ఉన్న దేవతల గద్దెలను ఒకే వరుసలో నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఒకే వరుసలో నిర్మించనున్నారు. సమ్మక్క, సారలమ్మ పాత గద్దెలను ముట్టుకోకుండానే చుట్టూ గ్రానైట్‌తో సుందరీకరించనున్నారు. అలాగే సారలమ్మ గద్దె తరువాత వరుస క్రమంలో పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను కొత్తగా నిర్మించనున్నారు. ప్రస్తుతం గద్దెల ప్రాంగణంలో ఉన్న చెట్లతోపాటు ఏ కట్టడాన్నీ కూల్చకుండా సాలారాన్ని నాలుగు వైపులా 20 అడుగుల చొప్పున విస్తరించేలా రూపకల్పన చేశారు. నాలుగు ప్రవేశ ద్వారాలతో పాటు మరో నాలుగు బయటకు వెళ్లే ద్వారాలను ఏర్పాటు చేస్తున్నారు.

# 11 రాష్ట్రాలు విపరీత అప్పులు

**న్యూఢిల్లీ :** దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37 వేల 263 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది.
పదేళ్లలో దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే ఐదేళ్లలో మూడోస్థానంలో నిలవడమే తమ లక్ష్యం అని బీజేపీ నేతలు పదే పదే చెప్పుకుంటున్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలోనూ దీనిని ప్రధానంగా పేర్కొన్నారు. 5 స్థానానికి వచ్చింది నిజమే కానీ, మూడోస్థానం అంత ఈజీ కాదు. ఇక ఆర్థికంగా ఎదిగినా.. అప్పుల్లో కూడా గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. కాగ్ తాజా నివేదిక ప్రకారం, 2013?14 నుంచి 2022?23 వరకు 28 రాష్ట్రాల మొత్తం ప్రభుత్వ రుణం 17.57 లక్షల కోట్ల నుండి 59.60 లక్షల కోట్లకు చేరింది, అంటే 3.3 రెట్లు పెరిగింది. ఈ పరిణామం రాష్ట్రాల ఆర్థిక ఉత్పాదకతను బలహీనపరుస్తూ, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో రుణ శాతం 16.66 నుంచి 23 శాతానికి పెరిగింది. ఇది దేశ జీడీపీలో 22.17 శాతానికి సమానమైన 268.9 లక్షల కోట్ల భారాన్ని సృష్టించింది. ఈ ట్రెండ్ ఆర్థిక వృద్ధి మూలాలను దెబ్బతీస్తూ, భవిష్యత్ పెట్టుబడులకు అడ్డంకిగా మారుతోంది.రుణ స్థాయిలు రాష్ట్రాల మధ్య విస్తృతంగా మారుతున్నాయి. 2023 చివరి నాటికి, పంజాబ్ 40.35 శాతం జీఎస్‌డీపీతో అత్యధికం, నాగాలాండ్ 37.15 శాతం, పశ్చిమ బెంగాల్ 33.70 శాతంతో వచ్చాయి. ఇక బీజేపీ పాలిత గుజరాత్ 16.37 శాతం, మహారాష్ట్ర 14.64 శాతం రుణాలు నమోదయ్యాయి, అయితే ఒడిశా 8.45 శాతంతో తక్కువ రుణాలు తీసుకుంది. మొత్తంగా, ఎనిమిది రాష్ట్రాలు 30 శాతం మించిన రుణాలతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ వైవిధ్యం పాలనా విధానాలు, ఆదాయ వనరుల పంపిణీలోని అసమానతలను ప్రతిబింబిస్తుంది.ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ, బీహార్, తమిళనాడు సహా 11 రాష్ట్రాలు 2023లో ఆర్థిక నిబంధనలు ఉల్లంఘించి రోజువారీ ఖర్చులకు కూడా రుణాలు సేకరించాయి. రుణాలు




పెట్టుబడులకు మాత్రమే పరిమితం కావాలి, కానీ ఈ రాష్ట్రాలు బాండ్లు, ట్రెజరీ బిల్లులు, బ్యాంకు రుణాలు, ఆర్‌బీఐ వెయ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఎల్ఐసీ, నాబార్డ్ వంటి మార్గాల ద్వారా దీన్ని చేశాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించాయి. దీర్ఘకాలిక స్థిరత్వానికి ముప్పుగా మారింది.కాగ్ నివేదిక మోడీ పాలనా దశలో రాష్ట్రాల రుణాల భారాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఆర్థిక సమతుల్యత లోపాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలు కేంద్ర?రాష్ట్ర సంబంధాల్లోని ఒత్తిడిని, ఆదాయ పంపిణీలోని సమస్యలను గుర్తుచేస్తాయి. రుణ నిర్వహణపై దృష్టి సారించకపోతే, దేశ ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19 వేల 865 కోట్లు, ఒడిశా రూ. 19 వేల 456 కోట్లు, ఝూర్ఖండ్ రూ. 13 వేల 564 కోట్లు, కర్ణాటక రూ. 13 వేల 494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ.8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ.5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.4,091 కోట్లు, గోవా రూ.2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉన్నాయి.ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంది. 2022–23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022–23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది. అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు. 50 శాతం రెవెన్యూ గ్రాంట్ ఉండగా, అధికంగా పంచాయతీ రాజ్ శాఖకు 26 శాతం, పట్టణ స్థానిక సంస్థలకు 11 శాతం, విపత్తు నిధికి 10 శాతం గ్రాంటును కేంద్ర ప్రభుత్వం అందించింది.


# బెంగళూరులో డిపాజిట్ భారం

బెంగళూరు : భారతదేశ ఐటీ రాజధానిగా పేరొందిన బెంగళూరు, సిలికాన్ సిటీగా ఖ్యాతి గడించింది. ఇక్కడి ఇంటి అద్దెలు సామాన్యులకు ఆర్థిక భారంగా మారుతున్నాయి. జీతంలో అత్యధికంగా ఇంటి అద్దెకే చెల్లించాల్సి వస్తోంది. అడ్వాన్స్ డిపాజిట్ డిమాండ్‌లు జనసామాన్యాన్ని, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులను కలవరపెడుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతోందిఇటీవల రెడిట్‌లో ఓ వినియోగదారు బెంగళూరులోని పణత్తూరు ప్రాంతంలో ఒక ఫ్లాట్‌కు నెలకు రూ.70 వేల అద్దె, రూ.5 లక్షల డిపాజిట్ అడుగుతున్నారని పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ ఐటీ ఉద్యోగులు, స్థానికుల మధ్య భారీ చర్చకు దారితీసింది. ట్రాఫిక్ సమస్యలు, వర్షంతో నీటితో నిండిపోయే రోడ్ల మధ్య ఇంత భారీ అద్దె డిమాండ్ చేయడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరు 'ఇంత అద్దె భారం ఉంటే జీవనం ఎలా సాగించగలం?' అని ప్రశ్నించగా, మరొకరు చమత్కారంగా 'కార్యాలయానికి దగ్గరగా ఉంటే చిన్న గదికైనా భారీ అద్దె చెల్లిస్తారు, కానీ ట్రాఫిక్‌లో చిక్కుకుంటారు' అని వ్యాఖ్యానించారు. ఇక పణత్తూరులో సగటు అద్దె రూ.41 వేలు ఉండగా, రూ.70 వేల అని పేర్కొనడంపై స్థానికులు అభ్యంతరం తెలుపుతున్నారు.

అద్దెల పెరుగుదలకు కారణాలు

బెంగళూరులో ఇంటి అద్దెలు గతంలో ముంబై, ఢిల్లీలతో పోలిస్తే సాపేక్షంగా తక్కువగా ఉండేవి. అయితే, కొవిడ్?19 మహమ్మారి తర్వాత పరిస్థితులు గణనీయంగా మారాయి. ఈ అద్దెల పెరుగుదలకు కొన్ని కీలక కారణాలు ఉన్నాయి.

? కోవిడ్ తర్వాత ఐటీ సంస్థలు కార్యాలయాలకు తిరిగి రావాలని ఉద్యోగులను కోరడంతో, బెంగళూరుకు తిరిగి వచ్చే ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఇది గృహాల



డిమాండ్‌ను పెంచింది.

? ఇళ్ల నిర్మాణం తగ్గడంతో సరఫరా డిమాండ్‌కు సరిపడటం లేదు, ఫలితంగా అద్దెలు పెరిగాయి.

? రద్దీగా ఉండే రోడ్లు, ట్రాఫిక్ సమస్యల కారణంగా ఉద్యోగులు కార్యాలయాలకు సమీపంలో ఉండేందుకు ఎక్కువ అద్దెలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.

? స్థానికుల అభిప్రాయం ప్రకారం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అద్దెలు పెరుగుతాయని, ఇది సహజమైన ఆర్థిక ఒడిదుడుకుల ఫలితమని చెబుతున్నారు.

మల్లేశ్వరం వంటి ప్రాంతాల్లో ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లకు రూ.లక్షకు పైగా అద్దె ఉండగా, 11 నెలల డిపాజిట్ వసూలు సాధారణమైంది. ఇంటిని ఖాళీ చేసేటప్పుడు రిపేర్, పెయింటింగ్ ఖర్చుల పేరుతో డిపాజిట్‌లోంచి ఒక నెల అద్దె మొత్తాన్ని కోతపెట్టడం సర్వసాధారణంగా మారింది. ఇది అద్దెదారులకు అదనపు ఆర్థిక భారంగా పరిణమిస్తోంది. బెంగళూరు ఐటీ రాజధానిగా ఉండటం వల్ల ఆర్థిక అవకాశాలు ఎన్నో అందిస్తున్నప్పటికీ, ఇంటి అద్దెల భారం సామాన్యులకు, ఐటీ ఉద్యోగులకు సవాలుగా మారింది. సోషల్ మీడియా చర్చలు ఈ సమస్య యొక్క తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి.

## త్వరలో వందే భారత్ స్లీపర్..!

వందే భారత్ స్లీపర్ సర్వీసులకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉందని, మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుందన్నారు. అది వచ్చిన వెంటనే రెండు కలిపి ప్రారంభిస్తామన్నారు. దిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రైల్వే శాఖ గత పదేళ్లలో చేపట్టిన పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు. ఇక వందే భారత్ స్లీపర్ విషయానికొస్తే.. రెగ్యులర్ సర్వీసులు కొనసాగించాలంటే కనీసం రెండు రైళ్లు అవసరమని, అందుకే మరో దానికోసం వేచి చూస్తున్నామన్నారు. ఆ తర్వాతే ఏ మార్గంలో నడపాలనేది నిర్ణయిస్తామన్నారు. అయితే, బిహార్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు దిల్లీ నుంచి పట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.




## హెచ్-1బీ 'లాటరీ' విధానంలో మార్పులు!




హెచ్–1బీ వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచిన అమెరికా ప్రభుత్వం.. వీటికి సంబంధించి కొత్త నిబంధనలు తీసుకువచ్చే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అధిక నైపుణ్యం ఉన్న, ఉత్తమ వేతనాలు పొందే నిపుణుల ఎంపిక కోసం తాజా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రస్తుతం ఉన్న లాటరీ విధానంలో కీలక మార్పులు తెచ్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. హెచ్–1బీ వీసా ఎంపిక ప్రక్రియలో ఈ మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలను ఫెడరల్ రిజిస్ట్రార్ తాజాగా విడుదల చేసింది. తాజా ప్రతిపాదనల ప్రకారం.. హెచ్–1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. ఈ కొత్త నిబంధనలను వచ్చే ఏడాది నుంచి అమలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇవి అమల్లోకి వస్తే హెచ్–1బీ ఉద్యోగులకు చెల్లించే మొత్తం వేతనాలు 2026 ఆర్థిక సంవత్సరంలో 502 మిలియన్ డాలర్లకు పెరుగుతాయని డీహెచ్ఎస్ అంచనా వేసింది. 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5బి.డాలర్లు, 2029లో 2 బి.డాలర్లు పెరిగే అవకాశం ఉందని లెక్క కట్టింది.

## ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపాను



వాషింగ్టన్

ఐక్యరాజ్యసమితి సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. అమెరికా అధ్యక్షుడిగా కేవలం ఏడు నెలల కాలంలో ఏడు యుద్ధాలు ఆపాను. అందుకే తన పరిపాలన స్వర్ణయుగం అంటూ అభివర్ణించారు. అమెరికా న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి 80వ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ ప్రసంగించారు. 'ఇజ్రాయెల్ – ఇరాన్, భారత్–పాకిస్థాన్, రువాండా – డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, థాయిలాండ్–కంబోడియా, అర్మేనియా –అజర్‌బైజాన్, ఈజిప్ట్ – ఇథియోపియా, సెర్బియా –కొసావో దేశాల మధ్య అంతులేని యుద్ధాల్ని ముగించా. కొన్ని యుద్ధాలు 31 ఏళ్లుగా కొనసాగుతున్నాయి. మరికొన్ని 36ఏళ్లుగా కొనసాగుతున్నాయి. అలాంటి అంతులేని యుద్ధాల్లో నేను ఏడు యుద్ధాలు ఆపాను. మరే ఇతర అధ్యక్షుడు వాటిని ఆపే ప్రయత్నం చేయలేదు. కానీ నేను వాటిని ఆపాను. భారత్–పాక్ యుద్ధాన్ని కూడా నేనే ఆపా. ప్రపంచ దేశాలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తున్నా. ప్రజల ప్రాణాలు కాపాడటమే నాకు అసలైన నోబెల్ అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిపై విమర్శలు గుప్పించారు. యుద్ధాలు ఆపడంలో ఐక్యరాజ్యసమితి ఘోరంగా విఫలమైంది. ఐక్యరాజ్యసమితి తన ప్రాముఖ్యతను కోల్పోయింది. దేశాల మధ్య యుద్ధ సమస్యల్ని పరిష్కరించేలా సహాయం చేసేందుకు ప్రయత్నించలేదు. ఐక్యరాజ్యసమితి తన సామర్థ్యాన్ని కోల్పోయింది. ఐక్యరాజ్య సమితివన్నీ ఒట్టి మాటలే. ఆ ఒట్టి మాటలు యుద్ధాల్ని ఆపలేవు' అని ట్రంప్ అన్నారు.

## దండకారణ్యానికి భారీగా బలగాలు

న్యూఢిల్లీ

మధ్యభారతంలో మావోయిస్టుల అంతమే లక్ష్యంగా విరుచుకుపడుతున్న కేంద్ర బలగాలు నిర్ణయాత్మక దాడులకు సిద్ధమవుతున్నాయి. నక్సల్స్ కదలికలు ఉన్న ఛత్తీసగఢ్, జార?ండ్, ఒడిశా, మహారాష్ట్రలకు మరిన్ని బలగాలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా అమర్‌నాథ్ యాత్ర కోసం జమ్మూకశ్మీర్‌లో నియమించిన కేంద్ర పోలీస్ సాయుధ బలగాల్లో (సీఏపీఎఫ్) ఇంకా అక్కడే ఉండిపోయిన వారిలో 80శ్ర మేర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు తరలించనున్నారు. ఈ విషయాన్ని సీఏపీఎఫలోని సీనియర్ అధికార వర్గాలు ధ్రువీకరించాయి. మావోయిస్టు నాయకత్వాన్ని భౌతికంగా బలహీనపరచడం...ఇప్పటికీ వారి చేతుల్లోని ప్రాంతాలను ఒక్కొక్కటిగా స్వాధీనంలోకి తెచ్చుకోవడం లక్ష్యంగా అదనపు బలగాలను కేటాయిస్తున్నట్టు తెలిపాయి. రాబోయే కొన్ని వారాల్లో అవి ఎర్ర బీభత్స ప్రాంతాలకు (రెడ్‌జోన్) చేరుకుంటాయని తెలిపాయి. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి మావోయిస్టుల రహిత భారత్‌ను నిర్మిస్తామని ఇప్పటికే కేంద్ర హోంశాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాన నాయకత్వాన్ని బలహీనపరిచేందుకుగాను కేంద్ర కమిటీ సభ్యులపై గురిపెట్టి కేంద్ర బలగాలు దాడులు సాగిస్తున్నాయి. తాజాగా ఒకే ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి (రాజుదాదా), కడారి సత్యనారాయణరెడ్డి (కోసా) మృతిచెందారు. ఈ ఏడాదిలో దాదాపు ఎనిమిదిమంది సీసీ సభ్యులను ఎన్‌కౌంటర్ చేశారు. ఒక సీసీ మెంబరు లొంగిపోయారు. నాయకుల్లో అధిక భాగం ఛత్తీసగఢ్, జార?ండ్, ఒడిశాల్లో తలదాచుకున్నట్టు కేంద్ర హోంశాఖ వద్ద సమాచారం ఉంది. ఈక్రమంలో ఈ మూడు రాష్ట్రాలపైనే దృష్టి పెట్టి.. అదనపు బలగాలను అక్కడకు అధికంగా తరలించాలని నిర్ణయించింది. మావోయిస్టులు చేస్తున్న కాల్పుల విరమణ ప్రతిపాదనను కేంద్ర బలగాలు తిరస్కరించాయి. బలగాల దృష్టిని మళ్లించడం కోసం ఒక ఎత్తుగడగా ఈ ప్రతిపాదన చేస్తున్నారని పెదవి విరిశాయి. ఇటువంటి ప్రతిపాదనలతో మావోయిస్టులు ముందుకురావడం కొత్తకాదని, వాటికి పెద్దగా సాధికారికత కూడా లేదని కేంద్ర హోంశాఖలోని సీనియర్ అధికార వర్గాలు తెలిపాయి. సీనియర్ నాయకులు చనిపోతుండటంతో ఇప్పటికే ఆత్మరక్షణలో పడిపోయిన మావోయిస్టులు ఇలాంటి ఎత్తుగడలు పన్నుతున్నారని ఈ వర్గాలు తెలిపాయి. దండకారణ్య కమిటీ, కేంద్ర కమిటీలో ఇంకా మిగిలిన నాయకుల పని కూడా పడతామని స్పష్టం చేశాయి.




# ఆయన నాలో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని నింపుతున్నారు

యంగ్ హీరోయిన్ రుక్మిణి వసంత్ 'సప్త సాగరాలు దాటి' చిత్రంతో వచ్చి ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కాంతార చాప్టర్:1'. రిషబ్ శెట్టి స్వయం దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని హొంబలే ఫిల్మ్స్ భారీ బ్జెట్‌తో నిర్మిస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో అక్టోబర్ 2న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ క్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన చిత్రబృందం వరుస అప్డేట్స్ విడుదల చేస్తున్నారు.తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ చేయగా.. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న రుక్మిణి ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు మూవీ టీమ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రిషబ్ శెట్టి మొదటి నుంచి నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆ ప్రోత్సాహంతోనే నేను ఇప్పుడు ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ఇలాంటి గొప్ప పాన్ ఇండియా మూవీలో అవకాశం అందుకున్నాను. నిజంగా ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. చాన్స్ ఇచ్చిన రిషబ్ శెట్టికి కృతజ్ఞతలు తెలియజేయడానికి నా దగ్గర పదాలు లేవు. ఆయన ఎప్పటికప్పుడు నాలో కొత్తదనాన్ని నింపుతూ.. నన్ను ప్రోత్సహిస్తూ ఇప్పుడు మీ ముందు యువరాణిలా నిల్చోబెడుతున్నారు. దీనికి ఆయనకు నేను రుణపడి ఉంటా. షూటింగ్ సమయంలో రిషబ్ శెట్టి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. నా జీవితాన్ని పూర్తిగా మార్చేసిన 'కాంతార' నాకు మరో జీవితాన్ని ప్రసాదిస్తుందని భావిస్తున్నా" అని చెప్పుకొచ్చింది.



# అర్జున్ దాస్ దశ తిరుగుతోంది

వయసు చిన్నదే అయినా విలనీ పండించడంలో తనదైన ముద్ర వేస్తున్న అర్జున్ దాస్ చేసింది తక్కువ సినిమాలే. అయినా సరే ప్రేక్షకుల్లో తగినంత గుర్తింపు ఉంది. ముఖ్యంగా అతని బేస్ వాయిస్ కున్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. కల్కి 2898 ఏడి కోసం ప్రత్యేకంగా వాయిస్ ఓవర్ చెప్పించారంటే తన రీచ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఓజి టీజర్ లో అలాంటోడు మళ్ళీ తిరిగి వస్తున్నాడంటే డైలాగు మారుమ్రోగిపోవడానికి కారణం కూడా ప్రత్యేకంగా అనిపించే గొంతే. ఇమ్రాన్ హష్మీతో పాటు విలన్ గా అర్జున్ దాస్ కూడా ఓజిలో ప్రతినాయకుడిగా నటిస్తున్నాడు. ఇది పెద్ద బ్రేక్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాడు.అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీలో విలన్ గా డ్యూయల్ రోల్ చేసి మెప్పించిన అర్జున్ దాస్ కు ఇప్పుడు బాలీవుడ్ అవకాశాలు తలుపు తడుతున్నాయి. రణ్వీర్ సింగ్ హీరోగా ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రూపొందబోయే డాన్ 3లో విలన్ గా అర్జున్ దాస్ నే సంప్రదించారని ముంబై టాక్. లుక్ టెస్ట్, శాంపిల్ షూట్ చేసి సరిపోతాడనుకుంటే వెంటనే అడ్వాన్స్ ఇచ్చేందుకు రెడీగా ఉన్నారట. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ లాంటి లెజెండరీ హీరోలు చేసిన పాత్ర కావడంతో రణ్వీర్ సింగ్ డాన్ 3 కోసం చాలా ప్రిపేర్ అవుతున్నాడు. ఇంకా ప్రారంభం కానప్పటికీ స్క్రిప్ట్ స్టేజిలోనే ఒకటికి పదిసార్లు వడబోత చేస్తున్నారు. నిజంగా అర్జున్ దాస్ కనక డాన్ 3కి ఎంపికైతే బాలీవుడ్ లో మెల్లగా జెండా పాతేయొచ్చు. అసలే అక్కడ విలన్ల కొరత తీవ్రంగా ఉంది. అందులోనూ డాన్ ఫ్రాంచైజ్ అంటే క్రేజ్ ఖచ్చితంగా ఉంటుంది. మరి అర్జున్ దాస్ కి ఆ అదృష్టం రాసిపెట్టి ఉందో లేదో చూడాలి. తెలుగులో ఆక్సిజన్ తో ఎంట్రీ ఇచ్చిన ఇతను మళ్ళీ బుట్టబొమ్మలోనే కనిపించాడు. రెండూ పెద్దగా ఆడలేదు. తమిళ డబ్బింగులు మాస్టర్, విక్రమ్, ఖైదీ ఎక్కువ పేరు తీసుకొచ్చాయి. ఇప్పుడు ఓజి రూపంలో కనక బ్లాక్ బస్టర్ అందుకుంటే ఇక్కడా బిజీ అయిపోవచ్చు. ఆల్రెడీ పలువురు నిర్మాతలు కలిశారట కానీ ఓజి రిజల్ట్ వచ్చాకే చెబుతానని అన్నాడట.



# ఇక అందరూ సైడ్ అవ్వాల్సిందే !


ఇండస్ట్రీ లోకి చాలామంది హీరోయిన్లు వస్తున్నారు. ఇందులో కొంతమంది సక్సెస్ అవుతుంటే... మరికొంతమంది సక్సెస్ అయ్యేందుకు చాలా కష్టపడుతున్నారు.ఇక మరికొంతమంది హీరోయిన్లు... అతి తక్కువ కాలంలోనే పెద్ద సినిమాల్లో ఛాన్సులు కొట్టేస్తున్నారు. అయితే ఇలాంటి కేటగిరీలోకి హీరోయిన్ రుక్మిణి వసంత్ కూడా వస్తారు. కర్ణాటక కు చెందిన రుక్మిణి వసంత్ 2019 నుంచి ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. కన్నడ, తమిళ్, తెలుగు లో ఇప్పటికే సినిమాలు చేశారు ఈ అందాల తార. తెలుగులో అప్పుడో ఇప్పుడు ఎప్పుడో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న డ్రాగన్ సినిమాలో కూడా ఆమెకు ఛాన్స్ దక్కింది. అయితే... ఈ రుక్మిణికి కాంతార చాప్టర్ 1 లో కూడా ఛాన్స్ దక్కింది. ఈ సినిమా దసరా కానుగా రిలీజ్ కానుంది. ఇలాంటి నేపథ్యంలో కాంతార చాప్టర్ 1 మూవీ ట్రైలర్ రిలీజ్ అయింది. ఇందులో హీరో రిషబ్ శెట్టితో రొమాన్స్ కూడా చేసిన విజువల్స్ వైరల్ గా మారాయి. ముఖ్యంగా ఆమె గ్లామరస్ ఫోటోలు కూడా ట్రెండింగ్ లోకి వచ్చాయి. ఇక ఈ ఫోటోలు చూసిన సినీ ప్రియులు స్పందిస్తున్నారు. రుక్మిణి వసంత్ కూడా రష్మిక, సాయి పల్లవి లాగే మరో 10 ఏళ్లు ఇండస్ట్రీని షేక్ చేయడం గ్యారెంటీ అంటున్నారు. డ్రాగన్ సినిమా రిలీజ్ అయితే తెలుగులో నెంబర్ 1 హీరోయిన్ అయ్యే ఛాన్స్ ఉన్నట్లు చెబుతున్నారు.

# ఆశ, అంధకారానికి మధ్య జరిగే యుద్ధం



దర్శకుడు ప్రశాంత్ వర్మ, మరో సూపర్ హీరో సినిమా 'అధీర' కోసం ఆర్.కె.డి స్టూడియోస్‌తో కలిసి పని చేయ బోతున్నారు. ఈ సినిమాతో కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతుండగా, కీలక పాత్రలో ఎస్.జే.సూర్య కనిపించనున్నారు. రివాజ్ రమేష్ దుగ్గల్ నేతృత్వంలోని ఆర్కేడీ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ చిత్రం భారతీయ ఇతిహాసాల స్ఫూర్తితో, గ్రేట్ విజువల్స్‌తో తెరకెక్కుతోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఎస్.జే.సూర్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. క్రూరమైన రాక్షసుడిలా ఉన్న సూర్య ముందే కళ్యాణ్ దాసరి మోకాళ్లపై కూర్చుని ధైర్యంతో పైకి చూస్తూ మోడరన్ వార్ అవతార్‌లో ట్రూ సూపర్ హీరోలా ఈ పోస్టర్‌లో కనిపించారు. ఇది ఆశ, అంధకారం మధ్య జరిగే యుద్ధం. ధర్మాన్ని రక్షించడానికి కళ్యాణ్ దాసరి తన సూపర్ పవర్స్‌ని ఉపయోగిస్తారు. అద్భుతమైన యాక్షన్, స్టంట్స్, గ్రేట్ విజువల్స్, హై వోల్టేజ్ డ్రామాతో ఈ సినిమా థియేటర్స్‌లో థండర్‌క్లాప్ ఎక్స్‌పీరియెన్స్ అందించనుంది అని మేకర్స్ తెలిపారు.

# దయచేసి ఆ వార్తలు నమ్మకండి..



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ తెలుగు, హిందీ భాషల్లో వరుస సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈక్రమంలో ఆయన ఓ సినిమాలో వాల్మీకి మహర్షి పాత్రలో నటిస్తున్నట్లు ఏఐతో క్రియేట్ చేసిన పలు వీడియోలు వస్తున్నాయి. ఇక అది చూసిన అక్షయ్ కుమార్ ఫుల్ ఫైర్ అయ్యాడు. ట్విట్టర్ ద్వారా ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక నోట్ రిలీజ్ చేశారు. "గత కొద్ది కాలంగా కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై నేను క్లారిటీ ఇవ్వదలుచుకున్నాను. నేను మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్లు.. ట్రైలర్ కూడా విడుదలైనట్లు కొన్ని వీడియోలను చూశాను. అవి ఏఐని ఉపయోగించి సృష్టించబడ్డాయని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. అవన్నీ ఫేక్ దయచేసి మీరు నమ్మకండి. దారుణమైన విషయం ఏమిటంటే.. కొన్ని వార్తా ఛానెల్‌లు ఇవి నిజమైనవా లేదా మార్ఫింగ్ చేయబడినవా అని కూడా ధృవీకరించకుండా వార్తలు రాశారు. నేటి కాలంలో, మోసపూరిత ఏఐ ద్వారా తప్పుదారి పట్టించే కంటెంట్ చాలా వేగంగా ఉత్పత్తి అవుతుంది. నిజమైన వాటికంటే అవే ఎక్కువ వేగంగా వైరల్ అవుతున్నాయి. దీనిని గమనించాలని అభ్యర్థిస్తున్నాను. ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాన్ని పరిశీలించాలని కోరుతున్నా. వాస్తవాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని రాసుకొచ్చారు. కానీ ఆ సినిమా పేరును మాత్రం రివీల్ చేయలేదు. దీంతో ఈ పోస్ట్ చూసిన వారంతా 'రామాయణ' గురించే అని చర్చించుకుంటున్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com